# జీవిత సభ్యత్వం

## 2011 ఆగస్టు - సెప్టెంబరులలో పంపిన వారి వివరాలు

| క్ర.సం | తేది | పేరు, ప్రాంతము | చెల్లించిన సొమ్ము |
|---|---|---|---|
| 1. | అక్టోబరు-11 | కె. రాంబాబు, రాజాం, శ్రీకాకుళం | 500.00 |
| 2. | అక్టోబరు-11 | శ్రీమతి కృష్ణవేణి, రాజాం, శ్రీకాకుళం | 500.00 |
| 3. | అక్టోబరు-11 | పత్రి ఆదర్శ మెహెర్,చల్లపల్లి,కృష్ణాజిల్లా | 1000.00 |
| 4. | అక్టోబరు-11 | పాలపర్తి రాజేశ్వరావు, విజయనగరం | 500.00 |
| | | మొత్తం | **2500.00** |

# పత్రిక సభ్యత్వం

1. మెహెర్‌బాబా పత్రిక జీవిత సభ్యత్వం రూ. 1000/- (వెయ్యి రూపాయలు).
2. రెండు దఫాలుగా కూడా రూ.500/- చొప్పున చెల్లించవచ్చు.
3. జీవిత సభ్యత్వం చెల్లింపులపై వచ్చే వడ్డీని మాత్రమే పత్రిక నిర్వహణా ఖర్చులకు వినియోగించాలి. అయితే నేటి వరకు జీవిత సభ్యత్వంపై వచ్చిన వడ్డీని కూడా అసలు మొత్తానికే జమచేయడమైనది.
4. వార్షిక సభ్యత్వం రూ.100/- పోస్టల్ మనీ ఆర్డర్ ద్వారా పంపవలిసింది.
6. బ్యాంకు డ్రాఫ్టు లేదా బ్యాంకు చెక్కు ద్వారా
   పంపగోరు వారు శ్రీమతి నిర్మలాదేవి, హైదరాబాద్ పేరున పంపగలరు.

**మా అడ్రస్: ఎడిటర్, మెహెర్‌బాబా, గోదావరి గార్డెన్స్,**

**బాబాస్ హౌస్, యాప్రాల్, ప్లాట్ నెం.32,**

**జె.జె. నగర్ కాలనీ, సికింద్రాబాద్-500 087**

**ఫోన్: 99595-53218**

Printed and published and owned by Dasika Nirmaladevi printed at Sai Srinivasa Printers, Khairatabad, Hyderabad, published at Koti Meher Centre, Esamia Bazar, Koti, behind Govt. Women's College, Hyderabad.

RNI No. APTEL/2002/7310, Postal Concession: R&D/RNP/HSE/789/2009-2011, Dt.07-01-2009

# మెహెర్‌బాబా

అవతార్ మెహెర్‌బాబాకే అంకితమైన మాసపత్రిక

సంపుటి :11 సంచిక: 6 హైదరాబాద్ అక్టోబరు 2011 పేజీలు 40

**Please visit : www.srimeherbaba.com వార్షిక సభ్యత్వం : రూ.100/-**



# వెండి పండుగ వేడుకలు

అవతార్ మెహెర్‌బాబా హైదరాబాద్ జూబ్లీ సెంటర్ రజతోత్సవ వేడుకలు **2011 నవంబరు 13, ఆదివారం ఉదయం 7 నుండి రాత్రి 8 గంటల దాకా** ఏకబిగిన ప్రత్యేక వినూత్న సహవాస్ కార్యక్రమాలు ఏర్పాటుచేసినట్లు కార్యదర్శి శ్రీ రాజేంద్ర మెహెర్ తెలిపారు. బాబా ప్రేమికులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొనవల్సిందిగా ఆయన కోరారు.

## విజయనగరంలో

విజయనగరం సెంటర్ 31వ వార్షికోత్సవం అక్టోబరు 23 ఆదివారం ఉదయం 7 నుండి 2 గంటల వరకు నిర్వహిస్తున్నట్లు కార్యదర్శి శ్రీ కొల్లి రామారావు ఆహ్వానం పంపారు. శ్రీ ఐ.వి. సన్యాసిరాజు, ముంబాయి సహవాస్ నిర్వహకులుగా వ్యవహరిస్తారని, శ్రీ కె.హెచ్.కె. ప్రసాద్ – శారద హైదరాబాద్ ప్రత్యేక అతిథులుగా హాజరవుతారని కార్యదర్శి తెలిపారు.

# నిజామాబాద్ సహవాస్

**(పి.యస్.కె శర్మ)**

నిజామాబాద్‌లో అక్టోబరు 9, సాయంత్రం 6 నుండి రాత్రి 10 గంటల వరకు స్థానిక రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో బాబా ప్రత్యేక సహవాస్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి హమీర్‌పూర్ నుండి శ్రీ పి.సి. నిగం ప్రత్యేక అతిథిగా విచ్చేశారు.

ఈ ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు వెనుక ఒక చిన్న సంఘటన గుర్తు చేసుకోవాలని కార్యక్రమ నిర్వహకులు శ్రీ ఎ. జనార్ధనరావు అన్నారు. 1969 జనవరి 31న బాబా భౌతిక దేహ త్యాగానంతరం, నిజామాబాద్‌లో బాబా ప్రేమికులందరూ బాబా మన మధ్యన లేరన్న బాధతో, నిర్లిప్తంగా, నిరాశతో వుంటే వారందర్నీ ఉత్సాహపరిచేందుకై ఆనాటి సెంటర్ అధ్యక్షులు శ్రీ రెంటాల సూర్యనారాయణమూర్తి 1969 అక్టోబరు 8,9 తేదీలలో మెహెరాబాద్ నుండి బాబా కార్యదర్శి, శిష్యుడైన ఆదీ.కె.ఇరానీ, మధుసూధన్, సుభద్ర తదితరులను పిలిపించి బాబా సందేశాలను వినిపించి, బాబా మన మధ్యన, మన శ్వాసకన్నా దగ్గరగా ఉన్నారని తెలియజేశే ప్రయత్నం చేశారు. తిరిగి ఆ మధురస్మృతిని గుర్తుచేసుకుంటూ అక్టోబరు 9న నిజామాబాద్‌లో పుర ప్రముఖులందరి సమక్షంలో పెద్దఎత్తున సహవాస్ ఏర్పాటు చేశారు. ప్రతాప్ ఆహిర్, పూనే, గోపీ & పార్టీ, సుధీర్ & పార్టీ, శ్రీ కామేశ్వరరావు, శ్రీకాకుళం సెంటర్ ఆధ్వర్యంలోచక్కని సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.





# బాబా సందేశం

**What is the veil between you and God?**
**It is only your ego.**
**భగవంతునికి – నీకు మధ్యన అడ్డుగానిల్చిన తెర ఏమిటి?**
**నేను అనే అహంకారమే!!**

– మెహెర్‌బాబా

**గౌరవ సంపాదకులు**
**మల్లాది కృష్ణానంద్**
**99595–53218,**
**krishnanandm@yahoo.com**
**malladisukku@gmail.com**

**వ్యవస్థాపకులు:**
**దశిక ప్రసాదరావు**
040-65699611
040-64542370

## లోపలి పేజీలలో...

| | | |
|---|---|---|
| 1. | సంపాదకీయం | 5 |
| 2. | ప్లీడర్ | 6–12 |
| 3. | ఆణిముత్యాలు | 13 |
| 4 | హైదారాబాదీ... | 14–17 |
| 5. | మన లక్ష్యం–భగవదైక్యం | 18–19 |
| 6. | లార్డ్ మెహెర్ | 20–27 |
| 7. | సిల్వర్ జూబ్లీ... | 28–35 |
| 8. | బాటసారులు | 36–37 |
| 9. | ప్రార్థనలు | 38–39 |

**ఉత్తర ప్రత్యుత్తరాలకు**
ఎడిటర్,
మెహెర్‌బాబా,
గోదావరి గార్డెన్స్, యాప్రాల్,
ప్లాట్ నెం.32,
జె.జె. నగర్‌కాలనీ ,
సికింద్రాబాద్–500 087
ఫోన్: 99595–53218

## మనవి

**మీ వ్యాసాలు, లేఖలు ఇతర సమాచారం మాకు ప్రతినెల 4వ తేదీ లోపల అందేలా పంపవలసింది. పత్రికను ప్రతినెల 19 లేదా 20వ తేదీలలో పోస్టు చేస్తున్నాం. 25వ తేదీలోగా పత్రిక మీ ముంగిట ఉంటుంది.**

Please visit : www.srimeherbaba.com

# ఆంధ్ర రెస్ట్ హౌస్ ప్రతిపాదనలు

మెహెరాబాద్‌లోని తెలుగువారి అతిధి గృహం తరపున కార్యదర్శి శ్రీ వై.ఎస్. రావు కొన్ని క్రొత్త, అభివృద్ధికర ప్రతిపాదనలు చేశారు. దయచేసి పరిశీలించి సహకరించ గలరు. 1. అతిధి గృహంలోని డైనింగ్‌హాలుపైభాగాన నిర్మించిన విశాలమైన గదిలో వయస్సులో పెద్దల కోసం 46 మంచాలు – పరుపులు ఏర్పాటుకు వీలుంది. ఇందుకోసం ఒక లక్ష రూపాయలు ఖర్చు కాగలదని అంచనా. ఇది కనుక పూర్తయితే అమరతిధి, తదితర ప్రత్యేక సందర్భాలలో విచ్చేసే బాబా ప్రేమికులు మొత్తం 200 మందికి మంచాలు ఏర్పాటు చేసే వీలౌతుంది.

2. **ఆరు కాటేజీలు:** అతిధి గృహంలో రెండవ అంతస్థులో 20 × 14 అడుగుల కొలతలతో (ఫుల్లీ ఫర్నిషుడ్) ఆరు కాటేజీలు రూ. 3.35 లక్షలు అంచనాలతో నిర్మించాలని ప్రతిపాదించారు. ఆసక్తిగలవారు అడ్వాన్సుగా ఒక లక్ష రూపాయలు 2011 నవంబరు 30లోగా చెల్లించి ముందుగా రిజర్వుచేయించుకోవాలని శ్రీ వై.ఎస్. రావు కోరుతున్నారు.

3. అతిధి గృహ నిర్మాణం పూర్తయినా, ఇంకా బ్యాంకు రుణాలు వున్నందున, బాబా ప్రేమికులు జీవిత సభ్యులుగాను (రూ. 25,000/–) విరాళములు రూ. 5,000/– ఆపైన పంపి సహకరించవల్సిందిగా శ్రీ రావు కోరారు.

4. ఇప్పటికే జీవిత సభ్యత్వం చెల్లించినవారు తమ ఫోటోలు పంపిన ఎడల జీవిత సభ్యత్వ పత్రము అందజేయనున్నామని ఆయన అన్నారు. 5. మరిన్ని వివరాలకు శ్రీ వై.ఎస్. రావు 09848111671 / 09011751910 లకు సంప్రదించగలరు.

6. ఆన్‌లైన్‌లో విరాళములు పంపుటకు SBI, VRDE, ARAMGOAM BRANCH, A/C NO. 31057241962, IFS NO. 0010712 లకు పంపగలరు.

# పత్రిక రాకపోతే..,

మెహెర్‌బాబా పత్రికను ప్రతినెలా 19 లేదా 20 నెలలో హైదరాబాద్‌లో పోస్టు చేస్తున్నాం. 25వ తేదీ నాటికి పత్రిక మీ ముంగిట వుంటుంది. ఐతే మీ అడ్రస్‌కు పోస్టులో పత్రిక 25 వ తేదీ తర్వాత కూడా రాకపోతే ఒకటి రెండు రోజులు వేచి చూసి మరో పత్రిక కాపీ కోసం **శ్రీ యన్. మహేశ్వర్‌రావు 040– 27964050, 9441218841, శ్రీ కె.యస్.ఓంప్రకాశ్– ఫోన్– 94403-65640,** హైదరాబాద్‌లను సంప్రదించగలరు. ప్రతి నెలా **20వ తేదీ కల్లా** www.srimeherbaba.com **సందర్శించగలరు. మీ వార్షిక చందా సక్రమంగా చెల్లించగలరు.** ❀





సంపాదకీయం.

# నేను

"ప్రతి ఒక్కరిలో దేవుడు ఉన్నాడని" మెహెర్‌బాబా తన సందేశాలలో పలుమార్లు ప్రకటించారు. ఐతే, మానవులు తమలోని దేవుడిని దర్శించుకోలేకపోతున్నారు.

ఎందుకంటే, మానవునికీ దేవుడికీ మధ్యన ఒక గట్టి అడ్డుగోడ వుంది.

దాని వల్లనే ప్రతి ఒక్కరిలో వున్న భగవంతుడిని మానవులు దర్శించలేక పోతున్నారని మెహెర్‌బాబా పలుమార్లు తన సందేశాలలో పేర్కొన్నారు.

ఇంతకీ ఆ అడ్డుగోడ ఏమంటే – **నేను, నాది, నా యొక్క** అనే భావమే మానవుల్ని దేవుని దరిరానీయకుండా అడ్డుపడుతోందని బాబా అన్నారు.

**ఇది నా సొంతం. నాకు వారంటే ఇష్టం. నేనెప్పుడూ అలా చేయను.** ..

ఇదిగో ఈ **నేను... నేననే అహంకారం** మానవులకు ఆధ్యాత్మిక మార్గంలో అన్నివిధాలా అడ్డుతగులుతోందని బాబా అన్నారు.

ఈ అడ్డుగోడను ఎలా తొలగించుకోవాలో కూడా అవతార్ మెహెర్‌బాబా వివరిస్తూ – దేవుని ఎడల గట్టి నమ్మకం, విధేయత, అన్నింటికంటే మిన్నగా భగవంతుడిని నిరంతరం ప్రేమించే అలవాటును అలవరచుకోవడం ద్వారా **"నేను"** అనే భావాన్ని అధిగమించడం సాధ్యమౌతుందని అన్నారు.

మనం నిత్యం చూస్తున్న ఈ ప్రపంచం **నిజం** కాదన్నారు.

ఇదంతా మాయ. భ్రాంతి అని బాబా అన్నారు.

భగవంతుడు ఒక్కడే సత్యం అన్నారు.

భగవంతునిలో ఐక్యమవ్వాలన్నదే మానవ జీవిత లక్ష్యం కావాలన్నారు.

దీన్నే మోక్షం అనీ, బ్రహ్మైక్యం అని ఆధ్యాత్మిక జిజ్ఞాసువులు అన్నారు.

భగవదైక్య సాధన కోసం పరితపించే వారిలో అహంభావం, నేను, నాది అనే అల్ప ఆలోచనలు దైవీమార్గంలో క్రమేణా తగ్గముఖం పడతాయన్నారు.

ఈ సంచికలో ....పుటలలో వివరించిన దారి తప్పిన పులి బిడ్డలాంటివారమని మనకు మనం సరిపోల్చుకోవచ్చు.

మృగరాజు ఆ పులి బిడ్డను అక్కునజేర్చుకుని, మంచి మాటలతో మేకల మందనుంచి తప్పించి ఎలా తనవారి దగ్గరకి తోడ్కొని వెళ్ళిందో, అదేమాదిరి మనలను మన జీవిత లక్ష్యంవైపు నడిపించేందుకై అవతారుడు అవతరించానని పలుమార్లు ప్రకటించారు.

ఇది అవతారుని ఉద్బోధ.

భగవదన్వేషకుని యధార్థ జీవితగాధ

# ప్లీడర్

**ఆంగ్ల సంకలనం: అన్నా ఖండాలే, మెహెరాబాద్**
**తెలుగు సేత: జి. మోహన్‌రావు, విశాఖపట్నం**



**ప్లీడర్** - 1952 నవంబరు 4న మెహెరాబాద్‌లోని మండలి హాలులో ప్లీడర్‌ను ఉద్దేశించి బాబా ఇలా అన్నారు.

ఈ మధ్య కాలంలో ప్లీడర్ సహనం కోల్పోతున్నాడు.

అనంతమైన ప్రేమ సముద్రం గురించి ఎందుకు గొప్పగా మాట్లాడతారు.

నాకు ఒక టీ చంచాడంత ప్రేమ లభిస్తే చాలని అంటున్నాడు.

తనకు సముద్రమంత ప్రేమ అవసరం లేదంటాడు.

ఐతే అసలు విషయం ఏమంటే - ఒక వేళ నీవు ఒక టీ స్పూనంత ప్రేమతో సరిపెట్టుకోగల్గితే, మరిక సముద్రమంత ప్రేమ లభించడం అసాధ్యమౌతుంది.

ఒక స్పూన్ అంటే ఒక చిన్న సరస్సు మాదిరిగా - అదే చైతన్య వ్యవస్థలో ఆరు - ఏడు భూమికలకు సమానం.

ఈ స్థితిలో భగవంతుడు నీ కళ్ళెదుటే కనబడుతుంటాడు.

నీవు ఎంత బిగ్గరగా పిలిచినా ఆయన మారు మాట్లాడడు.

ఇక భగవంతునిలో ఐక్యమవడమన్నది చాలా కష్టం.

కాబట్టి నేనెప్పుడైనా నా ప్రేమను ఇవ్వదల్చితే - సముద్రమంత - అనంతమైన ప్రేమను ఇస్తానుగానీ - మహా సముద్రంలోని ఒక నీటి బొట్టును కాదని - ప్లీడరుకు బాబా స్పష్టం చేశారు. సద్గురువు దర్బారులో చరిత్ర ఎప్పుడూ పునరావృతమౌతుంటుంది.

విశేషం ఏమంటే - శాంతి అశాంతుల నడుమ, నమ్మకం - అపనమ్మకంలతో





సరిసమానంగా సద్గురువు ఎల్లప్పుడూ ఆనందంగా వుంటాడు.

ఇదే వారి ప్రత్యేకత అని బాబా అన్నారు.

అదేవిధంగా నిరంతరం భగవన్నామ ధ్యానంలో వుంటూ, భగవంతుని దర్శనం కోసం పరితపించేవారికి, దేవుని దర్శనం లభించదు.

ఇది అంతే.

కొందరనుకుంటారు, భగవంతుని కోసం ఎదురుచూసేవారు తమకు ఇంతకాలం అనే కాల పరిమితి లేదనుకుంటారు.

అలాగే, తమలో ఏదో లోపం వుందనుకుంటారు.

భగవంతుడు మనందరిలో వున్నాడు.

ఆయన కూడా మనలను కలవాలని ఎప్పుడూ తహతహలాడతాడు.

ఐతే, కావల్సింది ఏమంటే, నూటికి నూరు శాతం భగవంతుడిని చేరుకోవాలనే తపన, అందుకు అవసరమైన సంసిద్ధత ఎంతో అవసరం.

మీకు సద్గురువుతో సాంగత్యం లభించినప్పుడు, ఆ సద్గురువు మిమ్ముల్ని ఆ దిశగా సంసిద్ధులయ్యేలాగా శిక్షణ ఇస్తాడు.

ఇందుకు, ప్రతివారికీ ఒక టైం నిర్ణయించబడి వుంటుందని బాబా అన్నారు.

(Even for this, a certain ghadi (moment) is fixed).

కాబట్టి నీవెంత ఆందోళన చెందినా ఫలితం వృధా' అని సంత్ తుకారాం శలవిచ్చాడని, బాబా గుర్తుచేశారు.

ఆ మర్నాడు మధ్యాహ్నం, మెహెరా తల్లి దౌలతామాయి మరణించినట్లు తెలియజేసే ఒక సర్క్యులర్ విడుదలచేయడానికి బాబా అంగీకరించారు.

ఇదిలా వుండగా చనిపోయినవారి గురించి ఈ మాదిరి సర్క్యులర్‌లు విడుదల చేయడం వల్ల ఒనగూరే లాభమేమిటని ప్లీడర్ బాబాతో అన్నాడు.

ఒకసారి చనిపోవడంతో అతని ప్రపంచమంతా మరణించినట్లే కదా! అనీ ప్లీడర్ అన్నాడు. ఇందుకు బాబా జవాబిస్తూ, మానవులు తాము చనిపోతూ, తిరిగి మరలా మరో దేహంతో జన్మిస్తున్నారన్నారు.

ఐతే వారి వారి జీవిత కాలంలో సాధ్యమైనంత మేర నిజాయితీతో ఎలాంటి చెడు సంస్కారాలు ప్రోగుచేసుకోకుండా జీవించాలన్నారు.

జనన-మరణాలు - దుస్తుల మార్పిడి లాంటిదని బాబా అన్నారు.

కొందరు చాలా చిన్న వయస్సులోనే చనిపోతారు.

కొందరు చాలా కాలం జీవిస్తారు. గుస్తాద్‌జీ లాగా వారు తమ దుస్తులు త్వరగా మార్చుకోకుండా చాలా కాలం జీవిస్తుంటారని బాబా చమత్కరించారు.

గుస్తాద్‌జీ ఎప్పుడూ ఒక చిరిగి పోయిన కోటును ధరించే వాడు.

అది ఎంతగా చిరిగినా, తిరిగి కుట్టుకుంటూ తిరిగి దాన్నే వేసుకునేవాడాయన. తన ఒంటిపై నుండి దుస్తులు మార్చడానికి ఆయన ఎక్కువ ఇష్టపడేవాడు కాదు.

బాబా తన ఆధ్యాత్మిక ప్రసంగం కొనసాగిస్తూ ఇంకా ఇలా అన్నారు.

మస్తులు భగవదన్వేషకులు.

వారు భగవన్మత్తులో వుంటారు.

వారికి వాతావరణంలోని వేడి, చలి, పలు రుగ్మతలు వారి దరి చేరలేవు.

ఇది రుజువు చేయబడిన కఠోర సత్యం అని బాబా అన్నారు.

మస్తులు వారు తమ దేహాన్ని పరిశుభ్రంగా వుంచుకోవాలని భావించరు.

ఐనప్పటికీ వారెంతో ఆరోగ్యంగా, దృఢంగా, మంచి శరీర దారుఢ్యంతో వుంటారు. ఇదెలా సాధ్యమంటే, విశ్వవ్యాపకంగా వున్న జ్ఞానం వారి ఆరోగ్య పరిరక్షణలో దోహదపడుతుంది.

అనంత శక్తిమయమైన జ్ఞానం స్వయంగా మస్తులను కాపాడేందుకై, వారికి సహాయం అందించేందుకు స్వయంగా మనోమయ భూమిక నుండి దిగివస్తుంది.

ఐతే, వారికి గనుక తమ దేహాన్ని ఆరోగ్యవంతంగా వుంచుకోవాలనే ఆలోచన వచ్చిందంటే, ఆ ఉత్తర క్షణంలోనే వారిపై ప్రసరించే ఈ అనంతమైన జ్ఞాన శక్తి నిలిచిపోతుంది. ఒక విధంగా చెప్పాలంటే, భౌతికంగా మస్తులు అనేవారు మరణించిన వారితో సమానులు.

ఇదే పరిస్థితి మజూబ్‌లకు, బాల్-ఉన్మత్-పిశాచ్ **(Bal-Unmat-Pishach)** అంటే దెయ్యంలాంటి మనిషి భగవస్సాక్షాత్కారం పొంది, చిన్న పిల్లవానిగా ప్రవర్తించే **(God Realised Ghost like man with Child like habits)** వారు కూడా, బ్రతికున్నా మరణించిన వారితో సమానంగా వుంటారని బాబా వివరించారు.

మజూబ్‌లకు ఈ ప్రపంచంతోనే ఎలాంటి సంబంధం వుండదు.

చీమలు, పురుగులు చనిపోయినవారి దేహాలను చుట్టిముట్టినట్లు మజూబ్‌లను తినివేస్తుంటాయి. ఐనా వారు అవేమీ పట్టించుకోరు. వారి శక్తి సామర్థ్యాలు గురించి శాస్త్రవేత్తలకు ఏమాత్రం అర్థం కావు.

శాస్త్రవేత్తలు ఎలక్ట్రాన్‌లు, ప్రోటాన్‌లను కనుగొని వుండవచ్చు గాక.

వారు లేశ మాత్రం కూడా సూక్ష్మశరీర స్థితి గురించి - తమ పరిశోధనలతో తెలుసుకోలేరని బాబా హెచ్చరించారు.

స్థూల భూమికలో **(Gross plane)** వున్న వారు అన్న భూమికలోను, సూక్ష్మ భూమికలో **(subtle plane)**లో వున్న వారు శక్తి **(energy)**లో నివసిస్తారని, మనో భూమికలోనివారు ఆకాశం, **(heaven, sky, and space)** లలో నివసిస్తారని, విజ్ఞాన భూమికకు చెందిన వారు సూర్యునితో నివసిస్తారని మన వేదాంతం పేర్కొంటోందని బాబా వివరించారు.





కుతుబ్‌లు, అవతార్‌లు సూర్యునితో నివసిస్తారని బాబా అన్నారు.

సూర్యుడు అంటే మనం నిత్యం ఆకాశంలో చూసే సూర్యుడు కాదంటూ, ఇదొక ప్రత్యేకమైన ప్రాంతమని బాబా వివరించారు.

ఈ స్థానం అనంత శక్తి, ప్రేమ, కరుణ, అందం, జ్ఞానంకు చెందినదని బాబా అన్నారు.

అనంతమైన ఈ దివ్యకాంతి ఎంతో కాలంగా వుందని, ఇది మొదట మనో భూమికలో **(mental planes),** ఆ తర్వాత సూక్ష్మ భూమికల **(subtle plane)** ద్వారా స్థూల భూమికను చేరుతుందని బాబా వివరించారు.

ప్రస్తుతం, సూక్ష్మ భూమిక **(subtle plane)** లో వున్నవారు మనందరిలాగా దుస్తులు ధరిస్తారు. వారందరికీ భార్యా,పిల్లలుంటారు.

వారికి మనో ప్రపంచం **(mental** spehre**),** నుండి తగిన శక్తి లభిస్తుంది. వారికి లభించిన ఈ శక్తిని, ఇటు మంచి కోసం కానీ, చెడు కోసం కానీ ఉపయోగించ గలరు.

ఇకపోతే మనో ప్రపంచం **(mental** spehre**)** లో వున్నవారు విజ్ఞాన భూమి **(Power of God)** నుండి తమ శక్తిని పొందుతారు.

ఆరవ భూమికలో వున్న ప్రతివారూ వారు భగవంతుడిని అన్నింట్లో చూడగల్గుతారు. వీరు తమ శక్తిని ఎప్పుడూ మంచి కోసమే వినియోగిస్తారు.

చక్రవర్తి లాంటివాడు మజూబ్.

తిరిగి మస్తుల విషయమై మనం దృష్టి సారిస్తే, మస్తులు భగవంతుని ధ్యాసలోనే గడిపే భగవదోన్మత్తులు.

దైవీ ప్రేమ అనే మధువును కడుపారా ఆరగించినవారు మస్తులు.

దైవీ ప్రేమ మత్తులో వారికి వారి గురించి, వారి దేహం గురించి ఏమీ తెలియదు.

మనోభూమిక నుండి శక్తిని పొందాలనే దృష్టి వారికి ఉండదు.

ఐతే, భగవంతుడే స్వయంగా వారికి ఆ శక్తిని ప్రసాదిస్తాడు.

వారిని అన్నివిధాల ఆదుకుంటాడు.

హాఫీజు ఈ విషయంలో ఏమన్నాడంటే,

**drink deep the cup of madness.**
**so that your worries are taken over by others...**

దైవీ ప్రేమ అనే పిచ్చిని కడుపారా త్రాగితే, నీ గురించి అన్నింటినీ ఇతరులే చూసుకుంటారు అని అన్నాడు.

ఐదు - ఆరు భూమికలలో వున్న వలీలు, పీర్‌ల శక్తి అనన్య సామాన్యం.

ఐతే వీరు కూడా తమ శక్తిని ఇతరుల మంచి పనుల కోసమే వినియోగిస్తారు.

ఎవరైతే నిరంతరం భగవంతుని నామస్మరణతో గడుపుతారో వారందరి వల్ల యావత్తు విశ్వశ్రేయస్సు లాభిస్తుంది.

వారందరూ ఆ భగవంతుని తేజస్సులో తగిన శక్తిని పొందుతారని బాబా తన సందేశం ముగించారు.

ఈ సమావేశం తర్వాత, ప్లీడర్‌ను ముంబాయికి వెళ్ళేందుకు బాబా అనుమతించారు.

1954 సెప్టెంబరు 29–30న బాబా తన సమాధి ఎదుట నిల్చుని, మెహెర్‌బాబా సాక్షాత్తు ఈ యుగావతారుడు, మెహెర్‌బాబా సర్వోన్నత్తుడు **(highest of the high)** ఇతరత్రా అంతా మిధ్య అనే విషయం త్వరలో బోధపడేలా ప్లీడర్‌కు జ్ఞానోదయం కలుగుగాక అని బాబా ప్రకటించారు.

ఒక రోజున సూరత్ నుండి వచ్చిన బాబా ప్రేమికుడు బాబాతో మాట్లాడుతూ ప్లీడర్ గడ్డం పెంచేశాడు. సన్యాసిలా మారిపోయాడన్న సమాచారం తెలియజేశాడు.

ఇది తెలుసుకున్న అవతారుడు, తన దగ్గరగా వున్న వారందరినీ ఉద్దేశించి – మీరెన్నడూ ఆ మాదిరిగా ప్రవర్తించకండని బాబా హెచ్చరించారు.

మరో సందర్భంలో బాబా తను మండలి వారికిచ్చిన అనేక బాధలు గురించి ప్రస్తావిస్తూ – 'నేను ఆతనికిచ్చినన్ని బాధలు, నా శత్రువుకి కూడా ఇచ్చి వుండలేదన్నారు'.

ఈ మాటనే బాబా మూడు నాలుగు సార్లు ఉచ్చరించడంతో ప్రక్కనే వున్న మండలివారు ఎవరు బాబా **'అతను'** అంటే అని అడిగేసరికి – **'ప్లీడర్'** అని బాబా జవాబిచ్చారు.

ప్లీడర్‌కు తొలుతగా భగవంతుడిని చూడాలనే వున్న ఆకాంక్ష క్రమేపీ ఉధృతమై – ఆ తృష్ణలో ఊపిరాడని స్థితికి చేరుకున్నాడతను.

అతని హృదయాంతరాళాలలో ఏదో ఒకరోజున తన గురువైన మెహెర్‌బాబా తనకు బ్రహ్మైక్య స్థితిని కల్గిస్తాడని గట్టి నమ్మకమైతే వుంది.

అందుకే ప్లీడర్ అవతారునికి సంపూర్ణ విధేయుడయినాడు.

బాబావారి ప్రతి ఆదేశాన్ని తు.చ. తప్పక పాటించాడతను.

అలా అవతారుని ఆదేశాలు మౌనంగా ఆచరిస్తూ భౌతికంగా, ఆధ్యాత్మికంగా, మానసికంగా, ప్లీడర్ అనేక ఇక్కట్లను మౌనంగానే భరించాడు.

1955 మార్చి నెలలో బాబా సతారా వెళ్ళారు. ఏప్రిల్‌లో మహాబలేశ్వర్ వెళ్ళారు. ఈ మార్గంలో వెళుతూ పంచాగ్నిలో టైగర్ వ్యాలీ దగ్గర మౌనదీక్షలో ఏకాంతంగా వున్న ప్లీడర్‌ను బాబా పరామర్శించారు.

ఈ సమయంలో ప్లీడర్ తిరిగి బాబాతో తనకు భగవంతుని దర్శనం, భగవదైక్యం ఎప్పుడు ప్రసాదించనున్నావని, భగవధ్యాసలో తాను అనేక అవస్థలు ఎదుర్కొంటున్నానని ప్రాధేయపడ్డాడు.





ఈ విషయమై బాబా జవాబిస్తూ – చూడు – ఈ మాదిరి ఆదేశం నేను నా మండలి వారికి ఎవరికైనా ఇచ్చానా? అని ఎదురు ప్రశ్నించారు.

భగవదైక్యం కోసం ఎదురు చూసే శ్రమ నుండి నన్ను తప్పించితే, నీ మండలి ప్రేమికుల మాదిరి నీవు అప్పగించిన ఏదో ఒక పనిని చేసుకుంటూ సేద తీరతానని ప్లీడర్ మరోమారు బాబాతో వేడుకున్నాడు.

ప్లీడర్ పంచాగ్నిలో చాలా నెలలుగా ఏకాంతంగా వుంటున్నాడు.

ప్లీడర్‌ను అక్కడే మరికొంత కాలం అంటే జూన్ దాకా ఏకాంత వాసంలో గడపమని, ఆ తర్వాత తను తగిన పనిని అప్పగిస్తానని బాబా అన్నారు.

ఆ తర్వాత చాలాకాలానికి 1959 మార్చి 13న ముంబాయిలోని **ఆషియానా** ప్రదేశంలో బాబావారు అక్కడ ఉంటున్న సమయంలో, ప్లీడర్‌ను అక్కడకు రమ్మనమని కబురు పంపారు.

అలా వచ్చిన ప్లీడర్‌తో, అతని ఆరోగ్యం ఎలాగుందని బాబా కుశల ప్రశ్నలు అడిగారు.

అలా అంటూనే, గాడేకర్ తనలో ఐక్యమయ్యాడని బాబా సంజ్ఞలతో అన్నారు.

దాంతో ప్లీడర్, బాబా – బువాసాహెబ్ వెళ్ళిపోయాడు. గుస్తాద్‌జీ కూడా వెళ్ళిపోయాడు.

అదే మాదిరిగా నేనూ ఏదో ఒకరోజున రాలిపోతానా? అన్నాడు.

నీవు అన్ని విధాల ప్రత్యేకం.

అందుకే నిన్ను ఈ రోజున ఇక్కడికి పిలిపించానని బాబా ప్లీడర్‌తో ప్రేమగా అన్నాడు. తనకు మూత్రపిండాలలో చాలాకాలంగా నొప్పితో బాధ పడుతున్నానని బాబాతో బాధగా చెప్పుకున్నాడు.

డాక్టర్లు ఎవ్వరూ ఆ నెప్పేమిటో కనుగొనలేకపోయారు. నయం చేయలేదు.

ఆ నొప్పితో నేను చాలా ఇబ్బందిపడుతున్నానని ప్లీడర్ తన బాధను బాబాతో చెప్పుకున్నాడు. ఐతే, నేను నిరంతరం ఈ విశ్వశ్రేయస్సు కోసం పడుతున్న శ్రమతో పోల్చితే, నీవు అనుభవిస్తున్న బాధ చాలా స్వల్పమైనది, చాలా చిన్నదని బాబా అన్నారు.

నేను బాధ అనుభవిస్తూ మీ అందరి యోగక్షేమాలు చూసుకుంటూ, మీకు ప్రేమతో ఆలింగనం ఇస్తున్నానన్నారు.

యావత్తు విశ్వం కోసం తాను రాత్రింపగళ్ళు పనిచేస్తున్నానని బాబా అన్నారు.

బాబా... నీతో నాకు పోలికా? అని ప్లీడర్ వినమ్రంగా అన్నాడు.

మరో నాలుగు నెలలు ఓపిక పట్టు!!

నీ బాధలన్నీ తీరిపోతాయని బాబా అన్నారు.

ఐతే, తనకు మోక్షం ప్రసాదించగల్గితే చాలా మంచిది.

లేదంటే కనీసం మరణమయినా ప్రసాదించమని వేడుకున్నాడు.

నీ నుండి దూరంగా వున్నప్పుడు, నేనేమైనా తప్పులు చేసివుంటే క్షమించమని బాబా ఎదుట రెండు చేతులూ జోడించి ప్రార్థించాడు.

బాబా ప్రేమగా దగ్గరగా తీసుకుని, నీవు ఇలా మాట్లాడ వద్దు.

నీవు నా గుండెకాయలాంటివాడివన్నారు.

ప్లీడర్ అనుభవిస్తున్న అనారోగ్య సమస్యలు రాను రాను తీవ్రమయ్యాయి.

1960 ప్రాంతంలో ప్లీడర్ గుండె సంబంధిత వ్యాధితో, **(Coronary throbosis)** బాధపడ్డాడు.

అప్పటికి ఆయనకి 62 సంవత్సరాల వయస్సు.

అంత తీవ్ర అనారోగ్యంలో కూడా, మంచానికి అతుక్కుని వుండికుండా, ఆరోగ్యం రోజురోజుకీ క్షీణిస్తున్నా, బాబా ఆదేశానుసారం ప్లీడర్ కఠిన మౌనం పాటించాడు.

ఎందరో బాబా ప్రేమికులు ఆయన అనారోగ్యంపై వ్యాకుల పడ్డారు.

ఆ స్థితిలో వున్న ప్లీడర్‌ను చూసి వారెంతో బాధపడ్డారు.

ప్లీడర్ అనుభవిస్తున్న బాధను చూసి తట్టుకోలేక బాబా ప్రేమికులైన కర్మాన్‌మాసి మనుమడు మెహెర్వాన్ బాబాకు ప్లీడర్ ఆరోగ్య క్షీణత వివరిస్తూ ఒక పెద్ద టెలిగ్రాం పంపాడు.

ఆ తంతిలో ప్లీడర్‌కు ఆ బాధలు తగ్గించమని, అతనికి బాబా ప్రసాదిస్తానన్న 'మోక్షం' త్వరలో ప్రసాదించమని వేడుకుంటూ ఒక సవివరమైన టెలిగ్రాం పంపాడు.

దీనికి జవాబుగా బాబా **" Pleader is fortunate to suffer a fraction of my infinite suffering** –నా అనంతమైన బాధలను ప్లీడర్ కొంతమేరకైనా పాలుపంచుకుంటున్నాడు.

అతనెంతో అదృష్టవంతుడని బాబా తిరుగు టపాలో మేర్వాన్‌కు తంతి పంపారు.

ఐతే, అవతారుడు అనంత ఆనందంలో వుంటుండగా ప్లీడర్‌కు ఆ అవకాశం ఎక్కడిది అని మేర్వాన్ జవాబిచ్చాడు.

**(ఈ శీర్షిక ముగింపు వచ్చే సంచికలో)** ❀

# వధువు కావలెను

దీవెల భద్రయ్య గారి కుమారుడు శ్రీనివాసరావుకు అందమైన వధువు కావాలని కోరుతున్నారు. వరుడు శ్రీనివాసరావు ఇన్సూరెన్స్ అడ్వయిజర్‌గా పనిచేయుచున్నాడు. జీతము: రూ. 30,000 నుండి రూ. 40,000. చదువు: బి.కామ్ (కంప్యూటర్స్), పుట్టిన తేది: 21.06.1979, ఎత్తు: 5'.5", రంగు: చామనచాయ, కులము: కమ్మ, గోత్రము: దివిషట్ల.

మరిన్ని వివరాలకు సెల్: 97013 86780, 98481 87654 సంప్రదించగలరు.





# ఆణిముత్యాలు

**(ఎన్.వి.వి. సత్యనారాయణ, హైదరాబాద్)**

మెహెర్‌బాబా సందేశాలు ప్రేమికుల హృదయాలలోకి నేరుగా చొచ్చుకుపోతాయి. నిరాశా, నిస్పృహలు తొలగిపోతాయి.

ఒక ఆంధ్ర బాబా ప్రేమికుడు ఏదో శస్త్ర చికిత్స చేయించుకోవల్సి వచ్చి, బాధతో బాబాకు తన **'పరిస్థితి చాలా ప్రమాదకరంగా ఉంది'** అని మెహెర్‌బాబాకు టెలిగ్రాం ఇచ్చాడు. 'ప్రేమ లేకపోవడం కంటే **ప్రమాదం** మరొకటి లేదు. నీకు నా యందు సంపూర్ణమైన ప్రేమ ఉంది. ఇక భయమెందుకు' అని బాబా తిరుగు టపాలో తంతి పంపారు.

కలకత్తాలో ఉండే ఒక బాబా ప్రేమికుడు తీవ్రమైన జ్వరంతో బాధ పడుతూ, తన బాధను బాబా నివారించలేదని బాబాను తిట్టి పోస్తున్నాడు. ఆ విషయం అతని భార్య బాబాకు తెలియజేసింది. **'భక్తుల కృత్రిమ పొగడ్తల కంటే నిజమైన భక్తుల తిట్లు నాకు మధురాతి మధురంగా ఉంటాయి'.** అని బాబా జవాబిచ్చారు.

బాబా ఆశీర్వచనంతో ఏదైనా ఉద్యోగం పొందాలన్న గంపెడంత ఆశతో వున్న ఒక ప్రేమికుడు **'బాబా నీవు భక్తులకు బానిసనంటావు, ఏది నాకు ఒక ఉద్యోగం ఇప్పించలేకపోయావని'** ఎత్తిపొడుపుగా అన్నాడు. బాబా చిరునవ్వు చిందిస్తూ **'నేను నీకు కాదు బానిసను, నీ ప్రేమకు బానిసను. తెలిసిందా?** బాగా గుర్తుంచుకో' అన్నారు.

భగవంతుడిని వాడుకుందామని అనుకునే వారి పరిస్థితి ఇది. వేడుకుందామనుకునే వారి స్థితి కాదు. ❀

## వివాహం

శ్రీ గౌరు గోపాల రెడ్డి గారి కుమార్తె చి॥ల॥సౌ॥ కీర్తి వివాహము చి॥ ఎద్దుల విజయవర్ధన్ రెడ్డితో ప్రొద్దుటూరు, వాసవి కళ్యాణ మండపంలో 27.11.2011, ఉదయం గం॥ 9:00 ని॥లకు జరుపుతున్నట్లు ఆహ్వానం పంపినారు. 26.11.2011 సాయంత్రం 5 నుండి రాత్రి 9 గంటల వరకు బాబా సత్సంగ్ నిర్వహిస్తున్నట్లు ఆయన తెలియజేశారు.

## వివాహం

శ్రీ పెణుజూరు రమేష్, శ్రీమతి సుజాతమ్మ గార్ల ఏకైక పుత్రిక చి॥కుం॥సౌ॥ నాగలలిత వివాహము చి॥ అభిషేక్‌తో శ్రీ వాసవీ కళ్యాణ మండపము, వీవర్స్ కాలని, ఎమ్మిగనూరులో 13.10.2011, గురువారం రోజున ఉదయం గం॥ 7:45 ని॥లకు జరుపుతున్నట్లు ఆహ్వానం పంపినారు. ❀

# అవతారుడి నుండి ఆర్థిక సహాయం అందుకున్న హైదరాబాదీ...

బాబాకు కానుకగా ఎవరైనా భక్తులు సమర్పించిన డబ్బుని, బాగా అవసరాలలో వున్నవారికి, ముఖ్యంగా పేదవారికి బాబా తన వంతు సహాయంగా అందించేవారు. అలాంటి పేదవారిని గుర్తుపట్టే బాధ్యత తిరిగి బాబా తన మండలివారికి అప్పగించేవారు. అయితే ఈ పేదవాళ్ళు ఆర్థికంగా బాగా చితికిపోయినా కూడా, నోరు తెరచి ఎవరినీ చేయిచాపి నాలుగు పైసలు అడగలేనివారై ఉండాలన్నది బాబావారి కఠిన ఆదేశం. రోడ్డు ప్రక్కన నిలబడి **దేహీ** అని యాచించేవారికి కాదీ సహాయం అని బాబా చాలా స్పష్టంగా పేర్కొనేవారు.

బాబా నిర్దేశించిన పేదవారిని గుర్తించడం మానవమాత్రులకు అసాధ్యం అని మండలి సభ్యులు ఏరుచ్ అంటారు. కానీ అలాంటి పేదవారి ఎంపిక కూడా బాబా దయవల్ల మాకు చాలా సందర్భాలలో సులువుగానే జరిగేది. అర్హులైనవారిని ముందుగానే బాబా నిర్ణయిస్తారని మా నమ్మకం. ఆయనే నేరుగా తాను ఎంపిక చేసుకున్న పేదవారికి సహాయపడవచ్చు. కానీ అవతారుడు అలా చేసేవారు కాదు. మాకు ఆ అవకాశాన్నిచ్చి, మేం వెదికి పట్టుకున్నాక, మేం విజయం సాధించామని భావిస్తున్న ఆనందంలో ఆయన కూడా పాలుపంచుకునేవారని, ఏరుచ్ చెప్తారు.

ఏదిఏమైనా బాబా మాకు ఏ పనిని అప్పగించినా, ఆయన మాకు చేదోడువాదోడుగా వున్నాడని, బాబానే మాకు అన్ని విధాల సహాయపడతాడన్న భరోసాతో మేం ముందుకు సాగేవాళ్ళం.

ఎన్నో సంవత్సరాలు బాబాతో గడిపిన నాకు, ఇలాంటి సంఘటనలు నా జీవితంలో ఎన్నో వున్నాయి. ఐతే, అన్నింటిలో నవజీవన సమయంలో జరిగిన రెండు సంఘటనలు గురించి ప్రత్యేకంగా నేను చెబితే చాలా మంది నమ్మలేరేమో అంటారాయన. అందులో ఒకటి మద్రాసు పట్టణంలో జరిగింది.

కలకత్తాలో కరువు తాండవించినప్పుడు అక్కడ ఎందరో అన్నార్తులకు ఆకలి బాధ తీర్చారు బాబా. అనంతరం దక్షిణాదిన గల మద్రాసుకు వచ్చాం. ఆ తర్వాత గూడూరు మీదుగా హైదరాబాద్ చేరాం.

మద్రాసులో ఒక భక్తుని ఆర్తనాదాలు ఆలకించిన బాబా, అనంతరం హైదరాబాద్‌లో ఒక పేదవాడిని ఎలా అదుకున్నారో ఏరుచ్ వివరించారు.

మెహెర్‌బాబా నవజీవన సమయంలో జరిగిన అనేక సంఘటనలను గుర్తుచేసుకుంటూ...పాశ్చాత్య బాబా ప్రేమికుడు డాన్ ఇ స్టీవెన్సు జరిపిన ఇంటర్వ్యూలో





ఏరుచ్ చెప్పిన అమూల్య విషయాలివి. అవతారుని సన్నిధిలో జరిగిన ఆ సంఘటనను వివరించిన ఏరుచ్ చెప్పిన మాటలు ఇలా వున్నాయి. తెలుగువారికోసమని, హైదరాబాద్‌లో జరిగిన ఈ యధార్థ సంఘటనను తెలుగు పాఠకుల ముందుంచే ప్రయత్నం చేస్తున్నాం... దయచేసి పరిశీలించండి.....

**ఇకపై ఏరుచ్ మాటల్లోనే ఈ విషయాలను శ్రద్ధగా పరిశీలించండి....**

అప్పట్లో మెహెర్‌బాబా కలకత్తాలో సంభవించిన కరువు ప్రాంతంలో ఎందరో అన్నార్తులకు ఆహారం అందించి, ఆ దరిమిలా దక్షిణాదిన మద్రాసుకు వచ్చారు. మద్రాసులో తన పని ముగించుకుని, ఆ తర్వాత హైదరాబాద్‌కు చేరారు. హైదరాబాద్‌లో ఒకప్పుడు మహారాజులాగా బ్రతికి నేడు ఆర్థికంగా బాగా చితికిపోయిన ఒక వ్యక్తి గురించి తెలుసుకుని ఆతనికి అవతారుడు ఆర్థికంగా ఆదుకోవాలని నిర్ణయించారు.

నేడు ఆ ఒకనాటి మహారాజు ఎంతటి దయనీయ స్థితిలో వున్నాడంటే, ఉండటానికి సొంత ఇల్లు కూడా లేదు.

ఎవరింటి పంచలోనో కడు పేద జీవితం అనుభవిస్తున్నాడు.

ఆ ఇంటి ముందర అగ్గిపెట్టెలు, బీడీ సిగరెట్లు అమ్ముకుంటూ కాలం వెళ్ళదీస్తున్నాడు. ఆతని సౌభాగ్యపు రోజులు గురించి చెప్పేటప్పుడు, ఆతని ఇంటి ముందర ఏనుగులు కట్టి వుండేవని, ఆతను ఎక్కడికైనా ప్రయాణించాలంటే, ప్రత్యేక రైలు కారులో వెళ్ళేవాడని ఆతని గురించి బాగా తెలిసినవారు చెప్పారు.

అలాంటి వ్యక్తి ఈనాడు బాగా చితికిపోయి, దుర్భర దారిద్ర్యాన్ని, దుఃఖాన్ని అనుభవిస్తున్నాడని తెలుసుకుని అతని గురించి వాకబు చేసి, ఆతని అడ్రస్సు అన్నీ తెలుసుకుని ఆతను నివసించే ఇంటి ప్రాంతానికి చేరాం.

ఒక వరండా చివరన శుష్కించిన శరీరంతో, సొమ్మసిల్లి ఒంటరిగా పడుకుని వున్నాడు.

ఆ సమయంలో ఆతని బాగోగులు చూసేవారెవరూ దగ్గరలో లేరు.

మేం నెమ్మదిగా ఆతడిని సమీపించి, మేం వచ్చిన విషయం చెప్పాం.

మేం ఎప్పుడూ కూడా మా సహాయం అందించే ముందర మా సహాయం అందుకునే వ్యక్తి కాళ్ళను బాబా కడిగి, ఒక క్రొత్త తువ్వాలుతో శుభ్రంగా తుడిచి, ఆ వ్యక్తికి బాబా పాదాభివందనం చేసేవారు.

ఆ తర్వాత ఆ వ్యక్తితో తోడుగా వుండే వారికి బాబా తానిచ్చే డబ్బుల ప్యాకెట్టును ఇచ్చేవారు.

ఆ వ్యక్తి పాదాలు కడిగేందుకు కూడా మాతో ఒక బక్కెట్‌లో నీళ్ళు, అలాగే ఒక బేసిన్ తీసుకువెళ్ళేవాళ్ళం. ఎందుకంటే, పాదాలు కడిగినప్పుడు నేల మీద నీళ్ళు పడి , బురద కాకుండా ఉండేందుకు, మేం బేసిన్‌లో ఆ వ్యక్తి కాళ్ళు కడిగేవాళ్ళం.

అదేమాదిరిగా, ఇక్కడ కూడా ఈ వ్యక్తిని కూడా నింపాదిగా కూర్చోబెట్టి, బేసిన్‌లో

కాళ్ళు కడిగి, బాబా ఆతని పాదాలకు నమస్కరించారు.

మేం అందరం కూడా ఆ వ్యక్తి చుట్టూతానే వున్నాం. ఆ వ్యక్తి నీరంగానూ, అనారోగ్యంతో వున్నాడేమో, బాబా పాదాలు కడిగాక ఎక్కువసేపు కూర్చోలేక కళ్ళుతేలేసి ఒక్క ఉదుటున నేలకొరిగి పోయాడు.

మేం హతాశులమయ్యాం. దాదాపుగా ఏం చెయ్యాలో పాలుపోని స్థితి.

మేం చెబితే మీరు నమ్మరేమో కానీ, ఆనాడు అక్కడ గుమిగూడిన జనం మాపై కోపానికి వచ్చారు. మేం ఆతడిని చంపేశామని దుర్భాషలాడారు.

ఆ చుట్టుప్రక్కల వున్నవాళ్ళు చాలా గందరగోళమే చేశారు. వారి మాటలు ఏమీ పట్టించుకోవల్సిన పనిలేదని బాబా సంజ్ఞలు చేశారు.

ఆ తర్వాత అతడిని నింపాదిగా పడుకోపెట్టాం. ఆ తర్వాత బాబా ఇచ్చే దక్షిణ ఇచ్చేందుకై, ఆతనికి సంబంధించిన వారెవరైనా ఉన్నారా అని దగ్గర్లో గుమిగూడినవారిని అడగగానే, ఆతనికి భార్య ఉందని, ఆమె మందుల తీసుకురావడానికై ఆసుపత్రికి వెళ్ళిందని చెప్పారు. ఈ వ్యక్తి చనిపోయాడనుకుని, ఆమెకు ఈ విషయం తెలిస్తే మీ ప్రాణాలు తోడేస్తుందని మమ్మల్ని హెచ్చరించారు.

ఈ దంపతులు ఇద్దరూ గొప్ప దైవ భక్తులని, అనవసరంగా ఆతడిని మేమేదో చంపేశామని వారు భావించారు. ఆ తర్వాత, ఆతడిని నింపాదిగా లేపి దగ్గరలో వున్న గదిలో మంచంపై పడుకోబెట్టాం. ఆ పైన ఫ్యాను వేశాం.

ఆతడిని అలా మంచంపై పడుకోబెట్టడంలో బాబా తన చేతిని ఆతనికి సహాయంగా ఇచ్చారు. అవతారుని ఆలంబనతో సేద తీరిన ఆ వ్యక్తి ఎంతటి ధన్యుడో కదా. ఆతను కూడా క్రమేపీ కుదుటబడ్డాడు. కళ్ళు తెరచి త్వరలోనే మామూలు స్థితికి వచ్చాడు. దాంతో మా చుట్టూ గుమిగూడిన జనం శాంతించారు. ఇంతలో ఆతని భార్య వచ్చింది.

ఆమె రాకతో అంతవరకూ మా చుట్టూతా మూగిన జనం జరిగినదంతా ఆమెకు ఘనంగా చెప్పారు. ఆ తర్వాత ఆమె మా దగ్గరకొచ్చి, **ఎందుకయ్యా మమ్మల్ని ఇలా వేధిస్తారు. మమ్మల్ని అందరూ బాధించారు. అందరూ మోసం చేశారు. ఆయన రోగాల బారిన పడ్డాడు. మమ్మల్ని మానాన వదిలేయమన్నట్లు ఏవేవో గడగడా గ్రుక్కతిప్పుకోకుండా మాట్లాడింది.**

ఆవిడ మాట్లాడ్డం అంతా అయినాక, నేను ఆమె దగ్గరగా వెళ్ళి, ఓదార్చి, అమ్మా, ఇదిగో మా పెద్ద అన్నగారు అని బాబాను వారికి పరిచయం చేశాను. మా పెద్దన్నగారు మీ కుటుంబానికి కొంత ఆర్థిక సహాయం చేద్దామని ముంబాయి నుండి ప్రత్యేకంగా వచ్చారని ఆమెకు చెప్పాను. అవునా? అని ఆమె ఆశ్చర్యపడింది. ఇన్నాళ్ళకు భగవంతుడు దయతలిచాడా అని సంభ్రమాశ్చర్యాలలో ఆమె ఉండగా, బాగా దండిగా వున్న డబ్బుల ప్యాకెట్టును బాబా ఆమె చేతిలో వుంచారు.





సాధారణంగా బాబా అలా ఆర్థిక సహాయం అందించేటప్పుడు నేను ప్రక్కనే వుండి బాబా ఆజ్ఞ ప్రకారం – ఇది భగవంతుడు నుండి అందిస్తున్న చిన్ని కానుక.

దయచేసి స్వీకరించండని అనేవాడిని.

"this is offered as a gift from God and you will oblige us by receiving it..." ఈ సమయంలో కూడా నేను అదే చేశాను.

ఆమె దాదాపు అవాక్కయ్యింది. అదే సమయంలో ఆ చుట్టు ప్రక్కల వున్నవారందరూ భగవంతుడు మానవరూపంలో వచ్చి వారికి ఆ సహాయం అందించాడని వేనోళ్ళ పొగిడారు.

సాక్షాత్తూ ఈ యుగావతారుడు వారింటికెళ్ళి తగిన సహాయం అందించారన్న సంగతి వారి ఎరుకలో లేదు... ఐనప్పటికీ వారెంత ధన్యులో కదండీ... ❀

# విరాళం

శ్రీమతి కె. విజయలక్ష్మి, సత్తెనపల్లి, గుంటూరు జిల్లా మెహెర్‌బాబా పత్రిక ప్రచురణ ఖర్చులకు గాను రూ. 6000/– (ఆరు వేల రూపాయలు) విరాళంగా అందజేశారు.

అలాగే, విజయనగరం బాబా సెంటర్ బాబా ప్రేమికులు శ్రీ వెంకట నాయుడు గారి కుమారుడు శ్రీ మెహెర్ శ్రీను, సైనిక్ స్కూలు, కోరుకొండ – మెహెర్‌బాబా పత్రిక ప్రచురణ ఖర్చులకు గాను రూ. 500/– విరాళంగా అందజేశారు.

# రాజాం రజతోత్సవాలు

రాజాం బాబా సెంటర్ రజతోత్సవాలు రెండ్రోజులపాటు 2011 సెప్టెంబరు 10,11 తేదీలలో ఘనంగా జరిగాయని అధ్యక్షులు శ్రీ రమణమూర్తి ఒక ప్రకటనలో తెలిపారు.

సెప్టెంబరు 10 సాయంత్రం 4 గంటలకు బాబా కార్యక్రమాలను శ్రీ పి.వి. రంగ ప్రసాద్ ప్రారంభించారు. సెప్టెంబరు 11 ఉదయం 6 గంటలకు నగర సంకీర్తన, అనంతరం, ఛైర్మన్ ఎ.యం.ఆర్ విజన్, శ్రీ యం. ఆనందరావు బాబావారి సప్తవర్ణ పతాకావిష్కరణ చేశారు. బాబా సందేశాలపై శ్రీ బాపిరాజు (ఏలూరు), శ్రీ చింతామణి (విజయనగరం), బి. రామ క్రిష్ణయ్య (హైదరాబాద్), ఎస్.వి. సత్యనారాయణ ప్రసంగించారు. అభినయ నృత్య నికేతన్, శ్రీకాకుళం బాలికల నృత్య ప్రదర్శన ఆహుతులను ఆకర్షించిందని శ్రీ రమణమూర్తి తెలిపారు.

# మన లక్ష్యం - భగవదైక్యం

మానవులు ఈ భూమ్మీద జన్మించాక తాము చూస్తున్నదంతా నిజమని భావించినా, ఆ తర్వాత్తర్వాత ఇదంతా ఓ భ్రాంతి, మిధ్య అని తెలుసుకోక తప్పదు. మనం చూస్తున్న ఈ ప్రపంచం నిజం కాదని, ఇదంతా ఒక మిధ్య అని, భగవంతుడిని ప్రేమించి, ఆయనలో ఐక్యమవ్వాలనుకోవడమే మానవ జన్మ లక్ష్యం కావాలని మెహెర్‌బాబా చాలా సందర్భాలలో చెప్పారు. భగవద్వచనం గ్రంధంలో పే. 38 చివరలో ఇదిగో ఈ కధాంశం ద్వారా మానవ లక్ష్యాన్ని మరోమారు బాబా గుర్తుచేశారు.

దానిని మరింత నవ్య వ్యావహారికంలో **ప్రేమ లీలామృతం** అనే గ్రంథంలో **దగాపడిన తమ్ముడు** శీర్షికతో శ్రీ పేరూరి వేంకట సూర్యనారాయణ శర్మ, తణుకు చక్కగా వివరించారు.

ఆ వివరాలు ఇలా ఉన్నాయి. ఓసారి పరిశీలించండి.

పూర్వం దండకారణ్య ప్రాంతంలో శృంగవరం అనే గ్రామం ఉండేది.

ఆ గ్రామంలో బ్రహ్మయ్య అనే గొర్రెల కామందు ఉండేవాడు. అతనికి వందలాది గొర్రెలు, మేకలు ఉండేవి. రాత్రింబవళ్ళు వాటిని జాగ్రత్తగా చూసుకొంటూ ఉండేవాడు. ఒకరోజు రాత్రి కామందు తన గొర్రెలను పొలంలో కంచె మధ్యకు తోలి ప్రక్కనే పాకలో గొంగడి కప్పుకొని పడుకున్నాడు. అర్ధరాత్రి దాటిన తరువాత మంద మధ్యలో కలవరం వినిపించింది. కామందు కుక్క భోంకరించుకుంటూ మంద వైపు పరుగు లంఘించుకుంది. ఒక పులి మేకను నోట కరచుకొని పారిపోయింది. బ్రహ్మయ్య దివిటీ వెలిగించి గొర్రెల మంద మధ్యకు వెళ్ళి చూసాడు. అక్కడ గొర్రెల మధ్యలో చిన్న పులి పిల్ల బ్రహ్మయ్య కంటబడింది. తను జాగ్రత్తగా ఆ పులి పిల్లను చంకనేసుకుని ఇంటికి తీసుకెళ్ళి ముద్దుగా పెంచనారంభించాడు. దానికి 'కిశోరం' అని పేరు పెట్టాడు. రోజూ మందతో పాటు అడవికి పోతూ ఆకూ అలం తిని సెలయేటి నీళ్ళు త్రాగి చెంగు చెంగున గంతు లేసేది కిశోరం. అలా ఆరు మాసాలు గడిచి పోయాయి. కిశోరం బాగా పెరిగింది. అందమైన శరీరం వచ్చింది. కాని క్రూరత్వం, ధైర్యం అలవడలేదు. అమాయకంగా తలవంచుకొని పోవడం, ఏదైనా అలజడి జరిగితే మేక పిల్లలతో పాటు పిరికిదానిలా పారిపోయేది. తను పులి నన్న తలంపే తనకు కలగలేదు. ఒకరోజు యధాతధంగా మందతో పాటు అడవికి మేతకెళ్ళింది కిశోరం. బ్రహ్మయ్య భుజాన కర్ర వేసుకొని వాటిని తోలుకెళ్ళాడు.

ఆ రోజు మధ్యాహ్నం బ్రహ్మయ్య అన్నం కడుపునిండా తిని ఓ చెట్టు క్రింద మేను వాల్చాడు. అరగంటలో గురక ప్రారంభమైంది. మంచి నిద్రలోకి జారుకున్నాడు.

ఇంతలో ఒక పులి నెమ్మదిగా అడుగులో అడుగు వేసుకుంటూ గొర్రెల మందవైపు వచ్చింది. గొర్రెలన్నీ భయంతో అటు ఇటు పరుగులెత్తాయి. కిశోరానికి పరిస్థితి అర్థం





కాక అక్కడే నిలబడి పోయింది. పులి కిశోరాన్ని దగ్గరకు పిలిచి 'నీవు ఈ గొర్రెల మందతో పాటు తిరుగుతున్నావేమిటి?' అని అడిగింది. కిశోరానికి ఆ మాటలు అర్థంకాక 'మా అయ్యను అడుగు' అని మాత్రం అంది. 'మీ అయ్య ఎవడు? నేనే నీకు అయ్యను. ఈ అరణ్యానికి నేను ఏకైక రాజును. ఇక్కడున్న పులి పిల్లలన్నీ నా సంతానమే. నీవు ఇల్లు విడిచి వీటి వెంట తిరగటం బాగా లేదు. ఆకు అలం తిని బ్రతకటమేమిటి?' అని అడిగింది పులి. 'ఆకలేస్తుంది. అందుకని ఆకులు తింటున్నాను, గడ్డి మేస్తున్నాను. మరి నీకు ఆకలి లేదా? నీవు కూడా ఎంచక్కా సీతాఫలం చిగుళ్ళు తినొచ్చుగా' అని అమాయకంగా అంది కిశోరం. 'ఓసి పిచ్చిపిల్లా! నీవు మేకవు, గొర్రెవు కాదు. మనం ఆకులు తినకూడదు. నీవూ నాలాంటి పులివే. నీకు నాకు భేదం లేదు. మనిద్దరం ఒక్కటే. మన స్థావరం యిది కాదు. ఆ కనిపించే కొండ మీద గుహ వుంది. అదీ మన ఇల్లు. ఇలా గొర్రె పిల్లలా తలవంచుకొని గడ్డి తినటం, నీళ్ళు త్రాగటం మన లక్షణం కాదు. నీవు నాతో వచ్చెయ్' అంది పులి. 'అమ్మో.. మా అయ్య కొడతాడు. నేను నీతో రాను బాబు. నీవేదో మాయ మాటలు చెప్పి నన్ను మోసం చేయ్యాలని చూస్తున్నావు. నీ మాటలు నాకస్సలు అర్థం కావటం లేదు' అంది కిశోరం. ఆ పులికి ఏమి చేయాలో పాలుపోలేదు. అనేక విధాలుగా చెప్పి చూసింది. అయినా కిశోరం నమ్మలేదు. అపుడు పులిరాజుకి ఓ ఉపాయం తట్టింది. నెమ్మదిదా మంచి మంచి మాటలు, కథలు చెప్పి, పాటలు పాడి కిశోరాన్ని మచ్చిక చేసుకొని మిట్టమధ్యాహ్నం వేళలో 'రా.. నీళ్ళు త్రాగుదువు గాని' అని చెప్పి ఓ నేల బావి వద్దకు తీసుకెళ్ళింది. 'ఆ బావిలో నీళ్ళున్నాయి చూడు' అని అంది. కిశోరం బావి లోకి తొంగి చూసింది. స్వచ్ఛమైన నీళ్ళలో తన నీడ స్పష్టంగా కనబడింది. పులి కూడా బావి లోకి తొంగి చూసింది. 'చూసావా! నీవు– నేను ఒకేలా వున్నాము. మనిద్దరం ఒకే జాతికి చెందిన వాళ్ళం. నీకు తెలియక భ్రమలో పడి గొర్రెల వెంట తిరుగుతున్నావు. ఎంత తెలివిమాలినదానవు' అంటూ భుజం మీద చెయ్యి వేసి ప్రేమతో నిమిరింది. ఆ ఆత్మీయత చూసి కిశోరానికి పులిరాజు చెప్పిన మాటల మీద నమ్మకం కలిగింది. 'నీవు చెప్పింది నిజంలాగే కనిపిస్తుంది' అంది కిశోరం.

'నిజంలా కనపడటమేమిటి? నేను చెప్పింది నూటికి నూరుపాళ్ళు సత్యం. నేను నా అనుభవంతో చెబుతున్నాను. నేను నీకు తండ్రిని. నన్ను నమ్మి నా వెంట వస్తే నీకే తెలుస్తుంది' అంటూ కిశోరాన్ని వెంటబెట్టుకొని జాగ్రత్తగా ఆ అరణ్యంలో మరెక్కడా దారి తప్పకుండా తిన్నగా తీసుకొని తన గుహకు తీసుకుపోయింది. ఇదీ కథ.

ఈ కథ వినడానికి చాలా తేలికగా కనపడవచ్చు. కానీ దీని అంతరార్థాన్ని మనం గమనిస్తే, దారి తప్పిన మానవాళిని తిరిగి తన దరి చేర్చుకోవడానికి అవతరించిన అవతారుని దరిచేరి, ఆయన నామ స్మరణలో చివరాఖరకు అవతారుడిని చేరాలన్నది, ఆయనలో ఐక్యమవ్వాలన్నది మన జీవన లక్ష్యం కావాలని బాబా తన సందేశంలో పేర్కొన్నారు. ఆలోచించండి... స్పందించండి... ❀



# అవతార్ మెహెర్‌బాబా జీవితచరిత్ర

ఆంగ్ల మూలం: - భావూ కల్చూరీ, లార్డ్ మెహెర్, వాల్యూం-3 (1925-29) - తెలుగుసేత: మల్లాది రామారావ్, న్యూఢిల్లీ

*(గత సంచిక తరువాయి)*

**పశ్చాతాప పడరెవ్వరూ నన్ను ప్రేమించినందుకు,**
**చింతించరెవ్వరూ నన్ను సేవించినందుకు,**
**యేలచేసితినని దు:ఖించరెవ్వరూ నన్ను శరణుకోరినందుకు.**

ఇది మెహెర్‌బాబా వారి సాధికార ప్రకటన.

తరతరాలు గుర్తుంచుకోవల్సిన అమూల్య వాక్కులు ఇవి.

1928వ సంవత్సరం సెప్టెంబరు నెల ఒకటవ తేదీన బాబావారు చేశారీ సుభాషితం.

పవిత్ర గోదావరి, ప్రవర నదుల సంగమ స్థానమయిన టోకాలో, ప్రేమాశ్రమం కొత్త వాకిట కూర్చొన్నప్పుడు, **'మనస్సును చెదరనివ్వకండి',** అన్న హెచ్చరికలా, తమ అవతార విశిష్టతని వెన్నుతట్టి చెప్పారు.

అయితే, ఓ ధర్మ సందేహం సహజం.

ఎందుకు చేశారీ విస్పష్ట ప్రకటన?

ఎవరికోసం చేప్పారీ సుభాషితం? ఇవి శేషప్రశ్నలు.

బహుశా, అక్కడ, బాబావారి సమక్షంలో కూర్చొన్నవారి కెవ్వరికైనా సందేహం వచ్చి వుండవచ్చు.

ఈ మౌనమూర్తిని ప్రేమించి ఆరాధిస్తే ఒరిగేది ఏమయినా వుందా అనుకొని వుండవచ్చు ఆ వ్యక్తి. పర్వర్దిగార్ అని సాయి ప్రభువు మెహెరుని స్తుతించి వుండవచ్చు. నా తాళం చెవిని మేర్వాన్‌కి ఇచ్చేశానని ఉపాసినీ మహరాజ్ అంటే అనే వుండవచ్చును. కానీ నోరు విప్పి, కనీసం నీకు శుభమగుగాక అని ఆశీర్వదించని ఈ వ్యక్తిని సేవించి తరించగలము అన్న శంక ఇంకెవరికయినా వచ్చినా వచ్చి వుండవచ్చును.

ముడుచుకొని కూర్చొన్న జగన్నాధునికి మన మనోగతం తెలుస్తుంది.

అందుకనే కామోసు, మర్చిపోకుమా, అంటూ యోగులకీ, విరాగులకీ అందని తమ ప్రేమవాహిని మహిమని ప్రేమాశ్రమంలో బాబావారు వెల్లడించారా సెప్టెంబరు ఒకటవ తేదీన.

ఆవేళ రోజంతా హాయిహాయిగా సరదాగా గడిచింది.





మధ్యాహ్నం రెండు నుంచి క్రికెట్ ఆడారు. సాయంత్రం హాస్య నాటికలు, వ్యంగ్య ఉపన్యాసాలు పొట్ట చెక్కలయ్యేలా నవ్వించాయి.

ఈ హాస్య ఝరికి వేదిక భోజనాల గది.

బాబావారు హాస్య ప్రియులు.

వినోదమంటే ఎంతో ఇష్టం.

విశ్వ కార్యక్రమంలో అలసిన వేళ, బాబావారికి కాస్తంత నవ్వు తెప్పించగలిగితే ఇహ కావాల్సింది ఏముంటుంది కనుక. బహుశా ఇందుకనేనేమో బాబావారు ఈ మధ్య భోజనాల గదికి రోజూ సాయంత్రం వస్తున్నారు.

ఆశ్రమవాసులు బాబావారికి వినోదం కల్గిస్తున్నారు.

వినోదం అంటే వినోదమే.

దానికి వేరే అర్థం వుండదుకదా.

అందుకనే బాబావారు భోజనాల గదికి కొత్త పేరుపెట్టారు.

ఇహపైన దీనిపేరు 'అర్థ రహిత మందిరం' అన్నారు.

భలే పేరు బాబా!

బాగుంది అన్నారందరూ.

ఆవేళ కూడా, అంటే సెప్టెంబరు ఒకటిన ఎప్పటిలాగానే హాస్య నాటికలు ప్రదర్శించారు.

హాస్య ప్రసంగాలు చేశారు.

నవ్వుతెప్పించే పాటలు పాడారు.

ఆవాళ హైలెట్ రమ్జూ.

ఒకటా రెండా, నాలుగు భాషల్లో తలా తోకాలేని కవితలు అల్లాడు.

తన కవితలు నవ్వు తెప్పించడంలేదనుకున్నాడో ఏమో, ప్రతి రెండేసి నిమిషాలకీ కొత్త టోపీ పెట్టుకొన్నాడు. ఆ టోపీ పెట్టుకున్న తీరు చూసి అందరూ పక్కున నవ్వారు.

సెప్టెంబరు రెండవ తేదీన ఖైఖుస్రూ, అతని భార్య సూనా, కూతురు ఖోర్షేద్ ముంబాయికి బయలుదేరారు. వాళ్ళతోపాటే పిలామాయి కూడా బస్సు ఎక్కింది. టోకా వాసులు వాళ్ళకి జై మెహెర్‌బాబా చెప్పారు. త్వరగా వాపసు రండి అన్నారు.

సెప్టెంబరు 3వ తేదీన బాబా సమక్షంలో అందరూ ఎప్పటిలా కూర్చొన్నారు. ఆనాటి చర్చ కవులు, కవితలపైకి మళ్ళింది. ఫలానా కవి గొప్పవాడని ఒకరు అంటే ఫలానా కవిత మరువలేనిదని ఇంకొకరన్నారు. ఇలా ఎవరి అభిప్రాయాన్ని వాళ్ళు చెప్తున్నారు.

వాళ్ళ మాటలు విన్న బాబావారు చిరునవ్వు నవ్వారు.

'మీ చర్చకి నా ముక్తాయింపు ఇదిగో' అన్నట్లుగా తమ అభిప్రాయాన్ని చెప్పారు.

పర్షియా కవులు అందర్లోనే శ్రేష్ఠులన్నారు.

రెండవ స్థానం ఉర్దూ కవులని అన్నారు.

మూడవ స్థానం మరాఠీ కవులది.

ఇహ ఇంగ్లీషుకి వస్తే వర్డ్స్‌వర్త్, షెల్లీ మాత్రమే వీళ్ళ కోవకి చెందినవారు.

హాఫీజ్ కవితలు మనస్సుని ఇంకో లోకానికి తీసుకుపోతాయి.

ఈశ్వర సాక్షాత్కారాన్నీ కల్గిస్తాయనవచ్చు.

జలాలుద్దీన్ రుమీ, షమ్స్.ఎ.తబ్రీజ్‌ల రచనలు గురించి వేరే చెప్పనక్కర్లేదు.

తాత్విక చింతన మూటగట్టుకొన్నవి వీరి కవితలు.

పద భంగిమ ఎంతో సొగసుగా వుంటుంది అని బాబావారు సెలవిచ్చారు.

ప్రేమాశ్రమం పిల్లల గురించి ఓ మాట చెప్పాలి.

వాళ్ళకి బాబావారి దగ్గర చనువు ఎక్కువయింది.

బాబావారి దగ్గరే ఎక్కుసేపు వుంటామంటున్నారు.

మారాం చేస్తున్నారు.

పంతం నెగ్గించుకొంటున్నారు.

జగత్ పిత వాళ్ళని మందలించడంలేదు కదా ప్రతి కోర్కె తీరుస్తున్నారు.

వాళ్ళ ప్రతిమాటకీ సరేనంటున్నారు.

వాళ్ళేమో వాళ్ళ అమాయక ప్రపంచం వదలి రావటంలేదు.

ఇదంతా చూపరులకి ఆశ్చర్యం కల్గిస్తోంది.

వింతగా కనిపిస్తోంది.

అమెరికా, ఐరోపా దేశాలకి వెళ్ళాలని వుందన్నారు బాబా.

అంతే, పిల్లలు బాబావారిని సూటువేసుకునేదాకా వదల్లేదు.

విదేశీ దుస్తుల్లో బాబా ఎంత బాగున్నారో అంటే, మాతో ఫోటో తీయించుకొంటాము అన్నారు. సృష్టిని శాసించే విధాత పిల్లల మాటకి తలవొగ్గారు. వాళ్ళ మధ్య కూర్చొని ఫోటో దిగారు. ఒకరోజు బాబావారిని పిల్లలు రాముడిగా అలంకరించారు. ఇంకోరోజున తలలో పింఛం, చేతిలో పిల్లన గ్రోవి వుంచి కృష్ణా ముకుందా మురారీ అని స్తుతించారు. కృష్ణుడిగా మాతో ఫోటో తీయించుకోవాల్సిందేనన్నారు.





బాబా మీ సంతోషమే నాకు ఆనందం. అలానే కానీండి అన్నారు. ఫోటో గ్రాఫరు వచ్చాడు. చక్కటి ఫోటో తీశాడు. పిల్లల మనస్సు ఆనందంతో గెంతులువేసింది. భావితరాలకి వో అపురూప కానుక దొరికింది.

సెప్టెంబరు నాల్గవ తేదీ మధ్యాహ్నం, ప్రేమాశ్రమం పిల్లలు బాబావారికి రైతు వేషం వేశారు. తెల్లటి ధోవతి కట్టారు. గులాబీ రంగు గుడ్డతో తలపాగా చుట్టారు. సిల్కు కోటు వేసుకోమని పట్టు పట్టారు. వాళ్ళ ముచ్చట కాదనడం ఎందుకని అనుకొన్నారో ఏమో, బాబావారు పిల్లలు చెప్పినట్లే చేశారు.

రండి రిక్షా ఎక్కండి అని పిల్లలు అనడం, బాబావారు రిక్షా ఎక్కడం అలా ఏదో కథలోలాగా జరిగాయి.

మండలివారు, పిల్లలు రిక్షాని లాగుతూ, నది ఒడ్డుకి తెచ్చారు.

అప్పుడు సూర్యుడు ఈ వాళ్టికి నా పని అయిపోయింది, రేపు వస్తా మళ్ళీ అంటూ నిష్క్రమిస్తున్నాడు. ఆ సంధ్యా సమయంలో ఆకాశంలో కొత్త కాంతి నిండుకొంది. ప్రక్కని పొలాల నుంచి చల్లని గాలి వీస్తోంది. ఆ సుందర దృశ్యాన్ని రావ్ సాహెబ్ ఫోటోలో బంధించాడు. నది ఒడ్డుకి వచ్చాము కాబట్టి, అలా సరదాగా పడవలో తిరిగి వద్దామనిపించింది పిల్లలకి. బాబావారితో ఆ మాటే అన్నారు. ఆయన వాళ్ళ మాట ఎప్పుడు కాదన్నారు కనుక. అందరూ పడవ ఎక్కి నదిలో విహరించారు.

ఆ దృశ్యాన్ని చూసేవాళ్ళకి ఏమనిపించిందో తెలుసా?

**'నాతో కదలి రండి. జీవనవాహిని దాటి అనంత తీరానికి చేరండి'** అని బాబావారు మానవాళిని పిలుస్తున్నారా అనిపించింది.

ఆ పిలుపు వినపడాలన్నా, వినపడ్డా పట్టించుకోవాలన్నా, పిలుపు వచ్చిన దారిన కదిలివెళ్ళాలన్నా అందరికీ సాధ్యమా?

అది ఏ కొందరికో సాధ్యమవుతుంది.

అది కూడా జగద్రక్షకుని కృపకు ప్రాప్తమయినప్పుడే.

నిస్సందేహంగా!

జగదాధారుని దయకు అర్హులయినప్పుడే సుమా!

కృప, దయ ఒకటి కాదట.

బాబావారే చెప్పారామాట.

నది ఒడ్డునుంచి ఆశ్రమానికి వెళుతూ దారిలో ఒక చోట రిక్షాని ఆపమన్నారు. కేరింతలు కొడుతూ, సరదాగా రిక్షా త్రోస్తున్న పిల్లలు ఎందుకు అని అడగలేదు.

ఎదురు చెప్పలేదు సరికదా రిక్షాని ఆపారు.

బాబా వారికేసి చూస్తే ఆయన సీరియస్‌గా కనిపించారు.

అంతే పిల్లలు స్తబ్దులయ్యారు.
బుద్ధిమంతుల్లా చేతులుకట్టుకొని నిలబడ్డారు.
అప్పుడు బాబావారు చెప్పారు దయ గురించీ, కృప గురించీ.
ఈ రెండు వేర్వేరు అన్నారు.
చలిలో వణికిపోతూ, గడ్డ కట్టుకుపోతున్న వ్యక్తిని ఓ ఇద్దరు చూశారనుకోండి. వాళ్ళ స్పందన ఒకేలా వుండదు కదా.
ఒకరేమో, 'అయ్యో' పాపం, అభాగ్యుడు చలికి చచ్చిపోతున్నాడు అని జాలిపడుతూనే తనదారిన తాను వెళ్ళి పోతాడు.
ఇహ రెండోవాడు ఆ నిర్భాగ్యుడిని చూసి జాలిపడలేదు.
కానీ, తనకోటు వాడికి ఇచ్చి వేసుకో, చలి తగ్గుతుంది అన్నాడు.
వాడికి కోటు ఇచ్చివేస్తే, తన సంగతేమిటి.
తనకి చలివేయదా.
అయితేనేం నిర్భాగ్యుడికి సహాయం చేయటమే తన కర్తవ్యమనుకున్నాడు.
ఇదీ దయ అంటే.
మీరు అంటూ వుంటారే కృప, జాలి, కనికరం అని, అంటువంటివి నా దగ్గరలేవు.
నా దగ్గర దొరికేది కేవలం దయ మాత్రమే అని బాబావారు సెలవిచ్చారు.
మండలివారికి మరో కొత్త సందేశం లభించింది.
ప్రేమాశ్రమం పిల్లలకి బాబావారు తప్ప మరెవరూ పట్టటం లేదు.
అలనాటి రాధ, కృష్ణుడిని ఎంతగా ఆరాధించిందో, అంతగా ఇలనాటి ఈ పిల్ల గోపికలు బాబావారిని ఆదాధిస్తున్నారు.
ప్రేమిస్తున్నారు.
నామస్మరణలో తపిస్తున్నారు.
అందుకనే కామోసు, ఒక్కోసారి వీరందరూ అదేదో మరో లోకంలో తేలిపోతున్నారు. చూసేవాళ్ళకి పిచ్చివాళ్ళలా కనిపిస్తున్నారు. వారిది మామూలు పిచ్చికాదనీ, దైవోన్మత్తత అనీ ఆ చూసేవాళ్ళకి తెలిస్తే కదా!
బాబావారి సన్నిధానంలో ఎంతసేపున్నా తనివి తీరటంలేదు ఈ గోపికలకి. ఇంకొంచెంసేపు బాబావారి సమక్షంలోనే గడపాలన్న ఆత్రుత ప్రతి ఒక్కరిలోనూ కన్పిస్తోంది. బహుశా అందుకనే బాబావారితో లేకపోయినా ఫరవాలేదు. కనీసం శ్రీవారి వస్తువులు మన దగ్గర వుంటే అదే పదివేలు అన్న భావన కలిగింది. అంతే, బాబావారు వాడే వస్తువులు, ఏది అందితే అది, ఇది మాది అంటూ ఎవరూ చూడకుండా తీసుకుపోయి దాచుకుంటున్నారు.





అందరి హృదయాలనీ దొంగిలించే దైవీ మానస చోరుడి వస్తువులని ప్రేమాశ్రమం పిల్లలు దొంగిలిస్తున్నారు!
గమ్మత్తుగా లేదు పాతకమహాయా!
ప్రేమమూర్తి ఇటువంటి గమ్మత్తులు ఎన్ని చేస్తారో మన్ముందు రోజుల్లో!
పిల్లలు ఏమి దొంగిలించారని కదూ మీ ప్రశ్న.
అయితే వినండి.
బాబావారి చెప్పులు, బాబావారి దుప్పట్లు, బాబావారు వాడే చేతి రుమాలు, ఇలా ఎన్నో వస్తువుల్ని ఈ అవతారకాలపు గోపికలు తమ పరం చేసుకున్నారు.
బాబావారు వక్కలు, జరదా వాడేవారు కానీ, అవి బాబావారి దగ్గర ఉండేవి.
బహుశా తమ దర్శనార్థం వచ్చే ఫకీర్ల కోసం తెప్పించి వుండవచ్చు వాటిని.
పిల్లలు వీటిని కూడా వదల్లేదు.
తస్కరణ అనర్హం కాని బాబా వస్తువు వుందా అనుకున్నారేమో?
బాబావారితో పిల్లల చనువు శ్రుతి మీరుతోంది అనిపించింది మండలివారికి. ఏం చేయాలో పాలుపోలేదు. సెప్టెంబరు నాల్గవ తేదీ రాత్రి సంఘటన వాళ్ళ సహనాన్ని పరీక్షించింది. ఆ వేళ ఏమయిందీ అంటే... రాత్రి 11 గంటలకి కొంత మంది పిల్లలు బాబావారి గదికి పరుగెత్తుకు వెళ్ళారు.
'బాబా! బాబా! బయటకు రండి' అని గట్టిగా అరిచారు.
ఇంత రాత్రప్పుడు బాబాని పిలుస్తున్నారా!
తప్పుకదూ!
బాబావారీ సమయంలో అంతరంగిక ఆధ్యాత్మిక కార్యక్రమం చేస్తుంటారే!
బాబావారి పనికి అడ్డం పడటం తప్పు కదా!
ఇలా మండలి మథనపడుతుంటే, బాబావారు నవ్వుతూ తమ గదిలో నుంచి వచ్చారు. పిల్లల్ని మండలించ లేదు.
సరికదా,
వాళ్ళని ప్రేమతో పలకరించి ముద్దాడారు.
అయితే కాసేపయ్యాక చెప్పారు.
ఇలా ఎప్పుడూ అర్ధాంతరంగా నా దగ్గరకి రాకండి. తెల్లవారు ఝామున రెండు వరకు రావద్దు. రెండు కొట్టాక వస్తే ఫరవాలేదు అని చెప్పారు.
చిట్టి గోపికలు తలవూపి తమ గూటికి వెళ్ళిపోయారు. సెప్టెంబరు ఎనిమిదవ తేదీ శనివారం జన్మాష్టమి. కృష్ణుడు పుట్టినరోజు. మెహెర్ ప్రేమాశ్రమాల గోపికలకి ఆవాళ ఆట విడుపు.
స్త్రీ మండలి బాబా వారిని కృష్ణుడిగా అలంకరించారు.

పురుష మండలి వాకిటి నుంచి మెహెరాశ్రమం వరకు బాబావారిని ఊరేగింపుగా తీసుకువచ్చారు.

పల్లకి లేని లోటుని బాబావారి చేతుల్లేని పడక కుర్చీ తీర్చింది.

బాబా వారా కుర్చీలో ఆసీనులు కాగానే, పురుష మండలి జయ జయ ధ్వానాలు చేస్తూ కుర్చీని భుజాలపైకి తీసుకొన్నారు.

ఆ కుర్చీని ఎంత అందంగా ఆనందంగా ఎత్తారంటే బాబావారు దబ్బున జారి ముళ్ళ పొదపై పడ్డారు.

అయ్యయ్యో అపచారం! అపచారం! తప్పయింది క్షమించు బాబా అని మండలివారు కొట్టుకుపోతుంటే, చిదానంద స్వరూపుడు తనకేమీ పట్టనట్లు, తనకేమీ తగలనట్లు చిరునవ్వు చిందిస్తూ, 'రండి మళ్ళీ పైకెత్తండి' అని అంటున్నట్లు నిలబడ్డారు.

ఈసారి జాగ్రత్తగా బాబావారిని పైకెత్తి, భుజాలపై కుర్చీ భారాన్ని మోపి, నది ఒడ్డు వరకు ఊరేగింపుగా వెళ్ళి మెహెరాశ్రమానికి తిరిగి వచ్చి, హమ్మయ్య అని మండలివారు ఊపిరి పీల్చుకొన్నారు.

జన్మాష్టమినాడు వీధుల్లో ఉట్టె కడతారు.

అందులో పెరుగు కుండని పెట్టి పైకి లాగుతుంటే ఎగిరెగిరి కర్రతో కుండని పగల గొట్టాలి. ఇదొక సరదా ఆట. అలనాటి సంప్రదాయాన్ని ఇలనాడు చక్కగా పాటించి తరించారు టోకా ఆశ్రమ వాసులు. ఉట్టె పెరుగు మాకు కావాలంటే మాకు కావాలని పిల్లలు పోటీ పడ్డారు. ఈ సరదా తర్వాత కాస్సేపు క్రికెట్టు ఆడారు. ఆశ్రమవాసులు రెండు టీములుగా బరిలోకిదిగారు. రెండు జట్లలో బాబావారు ఆడారు. అంటే ఒక టీమ్‌తో బౌలింగ్, ఫీల్డింగ్ చేస్తే, మరో టీమ్‌తో బ్యాటింగ్ చేశారు.

ఉపవాసం చేస్తున్న దృష్ట్యా బాబావారు నీరసంగా వుంటారు. ఎక్కువసేపు ఆడలేరనుకొన్న వాళ్ళకి, బాబావారిలో ఎక్కడా అలసట కనబడలేదు సరికదా ఎంతో ఉత్సాహం, హుషారు కనిపించాయి. ఔరా! అనిపించాయి. ఆనాటి వేడుకల్ని జి.ఎమ్. షా మహాశయుడు ఫొటోల్లో బంధించాడు. భోజనసమయంలో బాబావారు అందరికీ స్వయంగా వడ్డన చేశారు. తామూ కాస్తంత ఎంగిలి పడ్డారు.

కొంచెం పప్పు అన్నం తిన్నారు. సెప్టెంబరు 9వ తేదీన అంటే జన్మాష్టమి మర్నాడు బాబావారిని చాలా ఫొటోలు తీశారు.

పిల్లనగ్రోవిని చేతపట్టుకొన్నప్పుడు ఒకసారి ఇలానే అనేక భంగిమల్లో ఫొటోలు తీశారు. బాబా వారికి కిరీటం పెట్టి పింఛం అమర్చాలని స్త్రీ మండలి సరదాపడ్డారు.

కానీ కిరీటం తయారుచేయటం ఎలా?

ఆ! ఇదేమన్నా బ్రహ్మ విద్యా ఏమన్నానా!

మనకందుబాటులోని వస్తువులతో ట్రై చేద్దాం బాబావారికి కిరీటం అనుకొన్నారు.





వీళ్ళ ప్రయత్నం ఫలించింది.

చూసేవాళ్ళకి బాబావారిది నిజమైన కిరీటమనే భావన కలిగింది.

రమ్జూ చెల్లెలు, అమీనా జాఫెర్ అబ్బ ఎంత బాగు, ఈ కిరీటం! నేను కూడా ఏదో ఒకరోజున బాబావారికి ఇలాంటి కిరీటం చేయిస్తాను అని అనుకొంది.

ఇలనాడు వెలిసిన అలనాటి కృష్ణుడికి చాలా ఫోటోలే తీశారు.

ప్రేమాశ్రమం, మెహెరాశ్రమం పిల్లలు బాబావారితో ఫోటో తీయించుకొన్నారు.

బాబాతో అబ్దుల్లా మండలి మరో ఫోటో తీయించుకొన్నారు.

ఈ ఫోటోని పడవలో తీశారు.

జన్మాష్టమినాడు బాబావారు తమ ఉపవాస దీక్ష విరమించారని చెప్పాము కదా!

బాబా నిర్ణయంతో మండలివారు ఎంతో సంతోషించారు.

వాళ్ళ ఆనందం రెండురోజులు కూడా వుండలేదు.

సెప్టెంబరు 10వ తేదీ నుంచి మళ్ళీ ఉపవాస దీక్షని చేపట్టారు బాబా!

ఎందుకు అని మండలివారు అడగలేదు. ఏదో మహత్తర లోక కళ్యాణం కోసమే బాబావారి నిరాహార, ఏకాంతవాస దీక్షలని మండలివారికి తెలియకపోతే కదా!

అయితే ప్రభువుతో నిరంతరం వుంటుండటం వల్ల ఆయన కష్టపడుతుంటే చూడలేకపోతున్నారు.

అంతే ఇంకేమీలేదు! మీకోసం అన్నట్లు బాబావారు రోజుకోసారి 'టీ' త్రాగుతున్నారు. పిల్లలు తమ వంతు ధర్మంగా బాబావారి దివ్య పాదాలకి రోజూ రాత్రి పాలాభిషేకం చేస్తున్నారు. ❀

# కొవ్వూరులో

2011 అక్టోబరు 16న 137వ ప్రేమిక సహవాస్ కార్యక్రమం మెహెరస్థాన్‌లో ఘనంగా నిర్వహించారు. చెన్నై బాబా సెంటర్ ఆధ్వర్యంలో ఈ సహవాస్ నిర్వహించారు.

# బాబాలో ఐక్యం

బాబా ప్రేమికులు డా॥ టి. వెంకటస్వామి 2011 అక్టోబరు 7న బాబాలో ఐక్యమయ్యారు.

బాబా ప్రేమికులు శ్రీ చంద్రకాంత్ గారి రెండవ కుమారుడు మెహెర్ కాంత్ గారి భార్య శ్రీమతి రూబీ, 2011 అక్టోబరు 8న బాబా నామంతో అవతారునిలో లీనమయ్యారని స్థానిక బాబా ప్రేమికులు తెలియజేశారు. ❀

# సిల్వర్ జూబ్లీ....




బాబా ప్రేమికులలో చాలామంది హైదరాబాద్‌లోని జూబ్లీ బాబా సెంటర్‌ను ఒక్కసారైనా సందర్శించే వుంటారు.

అవతార్ మెహెర్‌బాబా ప్రేమికులందరి కోసం రాష్ట్ర రాజధానిలో ఈ సెంటర్ నిర్మాణం జరిగింది. జూబ్లీ హిల్సు, రోడ్డు నంబరు 36, చివరాఖరున, సరోజినీ దేవి హౌసింగ్ సొసైటీలో చిన్న ఎత్తైన కొండపైన, సుమారు ఒక ఎకరం విస్తీర్ణంలో బాబా కేంద్ర నిర్మాణం 1982 మార్చి 31, ఉ. 9.30 నిముషాలకు బాబా మండలి సభ్యులు అలోబాజీ లాంఛనంగా శంఖుస్థాపన చేశారు. కాగా, సెంటర్ నిర్మాణం అన్ని హంగులతో పూర్తి చేసి 1986 నవంబరు 14న ప్రారంభించి, బాబా ప్రేమికులందరికీ అంకితమిచ్చారు.

నేడు ఈ ప్రధాన కేంద్రం రజతోత్సవాలను జరుపుకుంటోంది.

బాబా సెంటర్‌ను ప్రారంభించుకుని 25 సంవత్సరాలు నిండిన సందర్భంగా 2011 నవంబరు 13న ప్రత్యేక సహవాస్ కార్యక్రమాలను ఉదయం 7 గంటల నుండి రాత్రి 8 గంటల దాకా ఏర్పాటు చేశారు.

గత 25 సంవత్సరాలుగా ప్రతి ఏడాది నవంబరు 14న సెంటర్ వార్షికోత్సవాలు ఎంతో ఘనంగా జరుపుతున్నారు.

కాగా ఈ నవంబరు 13న, సెంటర్ వెండి పండుగ వేడుకులు ధగ ధగలాడనున్నాయని కార్యనిర్వాహకులు వెల్లడిస్తున్నారు. 25 సంవత్సరాలంటే చిన్నపాటి విషయం ఏ మాత్రం





కాదు. ఈ ప్రత్యేక సందర్భంగా హైదరాబాద్ జూబ్లీ సెంటర్ గురించి, ఆనాడు ఈ సెంటర్ నిర్మాణంలో రాళ్ళు మోసిన కూలీలు మాదిరిగా, బాబా ప్రేమికులు ఎవరికి తోచిన రీతిలో వారు అందించిన సహాయం, నిర్విరామ కృషి అనన్యసామాన్యం. వీరందరికీ అవతారుని దైవీ కృప తోడయ్యింది. ఆనాటి మధుర క్షణాలు చర్వితచర్వణంగా స్మరించుకోవడం సంతోషకర విషయం. అందుబాటులో వున్న నాటి సంచికలలోని సమాచారం ఆధారంగా, హైదరాబాద్‌లోని బాబావారి కేంద్ర భవన నిర్మాణపు ఆలోచనల నుండి జూబ్లీ సెంటర్ ప్రారంభపు రోజు దాకా గల అనేక చారిత్రాత్మక విషయాలు సోదాహరణగా తెలియజేసే మా ఈ చిన్ని ప్రయత్నం నేటి తరం యువతకు తగిన సమాచారం అందించగలదని, అలాగే నాటి పెద్దలకు ఓ మధురానుభూతి కాగలదని ఆశిస్తున్నాం. దయచేసి పరిశీలించండి. ......

### చారిత్రకం - బాబా జూబ్లీ హిల్సులో బస

మెహెర్‌బాబా 1945 మార్చి 10 నుండి 1945 సెప్టెంబరు 6 దాకా, ఏడు నెలలు హైదరాబాద్‌లోని జూబ్లీ హిల్సులో బస చేశారు. నాటి నిజాం నవాబుకు చెందిన ఒక అధికార బంగళాను బాబావారి బస కోసం అద్దెకు తీసుకున్నారు.

మెహెర్‌బాబా మరోమారు 1951 జూన్ మొదటి వారంలో తన స్త్రీ, పురుష మండలితో


శంఖుస్థాపన, 1982 మార్చి 31.

వచ్చి తిరిగి జూబ్లీ హిల్సులోని నవాబు ఆలీ నవార్ జంగ్ బంగళాలో బస చేశారు. ఈ దఫా 1951 జూన్ 28 నుండి 31 దాకా ఒక ప్రత్యేక సమావేశం కూడా బాబా నిర్వహించారు. ఈ సమావేశానికి దేశంలోని పలు ప్రాంతాల నుండి బాబా ప్రేమికులను ఆహ్వానించారు. ఈ సమావేశంలోనే బాబా తన ప్రేమికులతో తొలిసారిగా తాను త్వరలో నిర్వహించబోయే మనోనాశ్ గురించి ప్రస్తావించారు.

హైదరాబాద్ నగర శివార్లలో వున్న ఖోజాగూడాలో తాను ఏకాంతవాసం, మనోనాశ్ కార్యక్రమాలు నిర్వహించనున్నామని, బాబా ఈ సందర్భంగానే వెల్లడించారు.

Mind exists even when a new body is not given to the ego.
It is the mind State of heaven or hell.
But mind has to die while it is in a human body retaining
full consciousness. This is the goal....**Meher Baba**

ఈ సమావేశం పూర్తయ్యాక, బాబా తన ప్రేమికులతో కలిసి హైదరాబాద్ నగరంలోని దర్శనీయ స్థలాలైన పబ్లిక్ గార్డెన్స్, మక్కా మసీదు, చార్మినార్‌లను సందర్శించారు.

ఈ సమయంలోనే మార్గమధ్యంలో I like Hyderabad for its spiritual atmosphere specially for its Hindu, Muslim unity in the matter of spirituality అని పేర్కొన్నారు.

ముందుగా బాబా పేర్కొన్నట్లు, 1951 అక్టోబరు నెలలో జూబ్లీ హిల్సుకు దగ్గర్లోనే గల ఖోజాగూడా కొండ గుహలో బాబా ఏకాంతవాసం, మనోనాశ్ కార్యక్రమాలు నిర్వహించారు.

అంతేకాకుండా, ఏసుక్రీస్తు అవతారకాలంలో, ఆయన శిష్యులలో ఒకనికి ఒక చొక్కా ఇచ్చారని, ఆతను జూబ్లీ ప్రాంతానికి సమీపంలోని రెండు చెరువుల మధ్య ఆ చొక్కాను లోతైన గొయ్యిలో పాతిపెట్టాడని కొందరు చెప్తారు.

మెహెర్‌బాబా హైదరాబాద్ నగరంలో మస్తులైన భగవదన్వేషణకులెందరితోనో తన ఆధ్యాత్మిక సాంగత్యం చేశారు.

**ముందు మాటల్లో చూశాం కదా... హైదరాబాద్ అంటే తనకు చాలా ఇష్టమని, ఆధ్యాత్మిక శక్తి గల ప్రాంతమిదని మెహెర్‌బాబానే స్వయంగా వెల్లడించారు.**

**అంతటి మహిమాన్వితమైన ఈ ప్రాంతంలో మెహెరుడే స్వయంగా ఆదేశించి నిర్మించుకున్న కేంద్రం – జూబ్లీ బాబా సెంటర్ అని ప్రత్యేకంగా పేర్కొనాల్సిన అవసరం ఏముంది?**

## మానవ ప్రయత్నం ఇలా జరిగింది

ఐతే , రాష్ట్ర రాజధాని నగరమైన హైదరాబాద్‌లో, అందరికీ అనువైనచోట అవతారునికి తగిన స్థాయిలో కేంద్ర నిర్మాణం చేపట్టాలని ఆనాటి పెద్దలు పలువురు పలు ఆలోచనలతో





వున్నారు. హైదరాబాద్‌లో అందరికీ అనువైన బాబాసెంటర్ లేకపోవడం పెద్ద లోటుగా 1980 నుండీ నాటి స్థానిక బాబా ప్రేమికులు భావించారు. ఆనాడు స్థానికంగా జరిగిన సమావేశాలన్నింటిల్లో ఇదొక గొప్ప చర్చనీయాంశంగా ఉండేది.

సరిగ్గా ఈ సమయంలోనే బాబా ప్రేరణ కల్పించినట్లు ... **1981 ఏప్రిల్ 2న మెహెరాజాద్ నుండి బాబా మండలి సభ్యుడైన అలోబాజీ ఒక ఉత్తరం రాశారు. అలోబాజీ ఆ ఉత్తరాన్ని నిజామాబాద్ సెంటర్ కార్యదర్శి శ్రీ రెంటాల సూర్యనారాయణ మూర్తికి రాశారు. తాను బాబా ఇచ్ఛానుసారం 1982 మార్చి నెలాఖరుకు హైదరాబాద్ రావాలనుకుంటున్నానని, ఈ విషయాన్ని హైదరాబాద్‌లోని బాబా ప్రేమికులందరికీ తెలియజేయమని అలోబాజీ ఆ లేఖలో పేర్కొన్నారు.**

ఆ మాదిరిగా సుమారు 11 నెలలు ముందుగా అలోబాజీ తాను హైదరాబాద్ వస్తున్నట్లు అదీ బాబా ఇచ్ఛానుసారం వస్తున్నానని రాసిన లేఖ రెంటాలవారిని ఎంతగానో ఆలోచింపజేసింది.

ఈ లేఖ అందుకునే దాకా శ్రీ రెంటాలకు హైదరాబాద్‌లో బాబా సెంటర్ గురించి పెద్ద అలోచన ఏమీ లేదని ఆయనే స్వయంగా చెప్పారు. ఐతే, అలోబాజీ ప్రత్యేకంగా

ప్రసంగిస్తున్న శ్రీ కుటుంబరావు, స్థలదాత.



బాబా ఇచ్ఛ ననుసరించి తానిక్కడికి వస్తున్నాననే సరికి, అవతారుడే నా మనస్సులో బాబా సెంటర్ నిర్మాణం ఒకటి హైదరాబాద్‌లో ఏర్పాటు చేయాలనే ఆలోచన నాలో కల్గించాడని శ్రీ రెంటాల తన స్నేహితులతో పలుమార్లు ప్రస్తావించారు. అంతేకాకుండా, అలోబాజీ హైదరాబాద్‌కు రావడానికి ఇంకా ఆరు నెలలు వుందనగా శ్రీ రెంటాల నిజామాబాద్ నుండి ప్రతి ఆదివారం హైదరాబాద్‌లో కోఠి సెంటర్‌లో శ్రీ నోరి ప్రకాశరావు గారింట్లో జరిగే బాబా సత్సంగ్ కార్యక్రమాలకు హాజరవుతూ, హైదరాబాద్‌లో బాబా సెంటర్ భవన నిర్మాణ ఆవశ్యకత, అలోబాజీ రాక,,, దాదాపు ప్రతీ వారం కార్యక్రమంలో ప్రస్తావించి, స్థానికులందరినీ ఉత్తేజితుల్ని చేసే ప్రయత్నం చేశారు. ఆ మాదిరిగా హైదరాబాద్ కేంద్ర ఏర్పాటులో మెహెర్‌బాబా శ్రీ రెంటాలను ప్రధాన కార్యకర్తగా ఎంచుకున్నారు.

ఆ దరిమిలా శ్రీ రెంటాల ఈ కార్యక్రమాన్ని తన సొంత పనిగా, ఒక బాధ్యతగా చేపట్టారని, ఆయన సమకాలీనులు చెప్పారు. ఆయనకు ఆ రోజుల్లో శ్రీ మలకపల్లి రామకృష్ణ శర్మ, శ్రీ బి. రామకృష్ణయ్య, శ్రీ పి.సి. కాశిరెడ్డి తదితరులు ఎందరో చేదోడు వాదోడుగా నిలిచారు. (అందరి పేర్లు రాయడం సాధ్యమవడం లేదు.)

హైదరాబాద్‌లో సెంటర్ నిర్మాణం చేపట్టాలన్న విషయం దాదాపు ఖరారు చేసారు. ఎక్కడ ఆ నిర్మాణం చేపట్టాలి? అనువైన స్థలం ఎక్కడ దొరుకుతుంది? ఇదిగో ఇలాంటి ప్రశ్నలు వారి మెదడును తొలచి వేశాయి. క్షణం తీరిక లేకుండా కాలికి బలపం కట్టుకున్నట్లు హైదరాబాద్‌లో తగిన స్థలాన్వేషణ కోసం జల్లెడ పట్టారు. ఎక్కడా వారికి తగిన స్థలం దొరకలేదు. ఆ ఆశ కూడా క్రమేణా క్షీణ దశకు చేరింది.

ఒక సందర్భంలో నిజామాబాద్‌లో వారం వారం జరిగే సత్సంగ్ అయిపోయాక శ్రీ పి.సి. కాశిరెడ్డితో యధాలాపంగా శ్రీ రెంటాల బాబా సెంటర్‌కై స్థలాన్వేషణ, ఎదుర్కొంటున్న సమస్యలు మాట్లాడుతుంటే, కాశిరెడ్డి దిగులు వద్దు...ఇది బాబా కార్యక్రమం..ఆయనే అంతా చూసుకుంటాడు. అలా అంటూనే తనకు దిల్‌కుష్‌నగర్‌లో ఓ 300 గజాల స్థలం, మరో 500 గజాల స్థలం జూబ్లీ హిల్సులో వున్నాయి. ఈ రెంటిలో ఏది మీకు నచ్చితే అది బాబా సెంటర్ నిర్మాణానికి ఉచితంగా ఇస్తానన్నారు. ఆ స్థలాలను ఓసారి చూడండి. వాటిలో ఏదో ఒకటి బాబా సెంటర్ కోసం ఇవ్వడానికి నాకేమీ అభ్యంతరం లేదని చెప్పారు. దాంతో రెంటాల చాలా సంతోషించి, కాశిరెడ్డికి బాబావారు కల్పించిన ఆలోచన అని ప్రోత్సహించారు.

ఆ తర్వాత హైదరాబాద్‌లోని యస్.డి. లలిత్ , కాశిరెడ్డిలతో కలిసి రెంటాల దిల్‌కుష్‌నగర్ స్థలం చూసి వచ్చారు.

బాబా సెంటర్ కోసం ఈ స్థలం ఒప్పదనుకున్నారు.





**జూబ్లీ నిర్మాణపు పనులు ప్రారంభం, 1982 నవంబరు 28.**



కాగా జూబ్లీ స్థలాన్వేషణ సమయంలో కాశిరెడ్డి గారికి కూడా తన స్థలం ఎక్కడుందో గుర్తుపట్టలేని పరిస్థితి. ఎందుకంటే ఎన్నాళ్ళ క్రితమో కొనుగోలు చేసిన స్థలం వల్లనో ఏమో, ఆ స్థలం వివరాలు, సర్వే నంబర్లు, తగిన దస్తావేజులు పుచ్చుకుని స్థానిక స్థలానికి సంబంధించిన సొసైటీ ఆఫీసుకు వెళ్ళారు.

ఆ రోజు 1982 మార్చి 15. ఉదయం 11 గంటలకు శ్రీ రెంటాల, కాశిరెడ్డి సొసైటీ ఆఫీసుకు వెళ్ళారు. భోజనం ముగించుకుని తీరిగ్గా సొసైటీ ప్రెసిడెంటు తన ఆఫీసులో కూర్చుని వున్నారు. కాశిరెడ్డి తన గురించి, తాను వచ్చిన విషయం గురించి కొన్ని క్షణాల్లోనే చెప్పి, తన స్థలాన్ని చూపేందుకు ఎవరినైనా తోడు కూడా ఇచ్చి పంపమని సొసైటీ ప్రెసిడెంట్‌ని కోరారు.

ఆ తర్వాత రెంటాలను ఆయనికి పరిచయం చేశారు.

వెంటనే రెంటాల తన చొక్కా జేబులో వున్న అమెరికన్ ప్రింట్‌లో వున్న బాబా ఫోటో నొకదాన్ని తీసి ప్రెసిడెంట్ గారి చేతికందించారు.

ఈయన సాక్షాత్తూ భగవంతుడు. ఈ యుగానికి అవతార పురుషుడు. ఈయన గురించి మీరు ఇదివరకే విని వుండవచ్చని అన్నారు.

ప్రెసిడెంటు గారు బాబా ఫోటోను తీసుకుని తన టేబుల్‌పై వుంచారు.

## ప్రెసిడెంటు నాస్తికవాది-

ప్రెసిడెంటు తన మాటల్లో తన గురించి చెబుతూ తాను కమ్యూనిస్టుగా రాజకీయ జీవితం గురించి, భగవంతుడున్నాడంటేనే తనకు నమ్మకం లేదని, ఇక బాబాలంటే అసలుకే నమ్మకం లేదని కుండబ్రద్దలు కొట్టినట్లు చెప్పారు. **ఆయన పేరు కావూరి కుటుంబ రావు.** అప్పటికి ఆయన వయస్సు సుమారుగా 60 సంవత్సరాలుంటాయి. కృష్ణాజిల్లా దివి తాలూకాలోని చల్లపల్లి వారి స్వగ్రామం. సంపన్న కుటుంబీకులు. పలు మానవ సేవా కార్యక్రమాల్లో పాల్గొంటూ, నిరాడంబర జీవితం గడుపుతున్న ఆదర్శవాదిగా శ్రీ కుటుంబరావు కీర్తి గడించాడు.

శ్రీ కావూరికి అవతారుని సేవా కార్యక్రమాల గురించి రెంటాల క్లుప్తంగా చెప్పారు. మెహెర్‌బాబా కుష్టు రోగులకు చేసిన సేవా కార్యక్రమాల గురించి, హరిజన గిరిజన బాలురి కోసం బాబా నడిపిన స్కూలు గురించి, మాస్టరీ ఇన్ సర్విట్యూడ్ అనే మోటోతో బాబావారు చేసిన అనేకానేక సేవా కార్యక్రమాల గురించి రెంటాల కావూరితో ముచ్చటించారు. **భగవంతుడు ఉన్నాడని నేను చెప్పినా, లేడని మీరు భావించినా, దేవుడి ఉనికి మన నమ్మకాలపై ఆధారపడి లేదన్నారు.**

ఐతే, ఏ మతానికి, వర్గానికి చెందని మెహెర్‌బాబా గురించి సుమారు గంటకు పైగా శ్రద్ధగా ఆలకించిన కావూరి గారు మెహెర్‌బాబాలో దైవీ మానవత్వాన్ని గ్రహించినవానిగా, బాబా సెంటర్ నిర్మాణం కోసం తక్షణం ఒక ఎకరం స్థలం ఉచితంగా తానివ్వదల్చానని ప్రకటించారు. అంతక్రితం తన 500 గజాలు బాబా సెంటర్ కోసం ఇస్తానన్న కాశిరెడ్డి గారితో మాట్లాడుతూ ఆ జాగాలో చక్కగా ఇల్లు కట్టుకుని బాబా సేవ చేసుకొనమని కావూరి సలహా ఇచ్చారు. ఇక్కడ ఇంకొక విషయం కూడా ప్రస్తావించాలి. అదేమంటే, శ్రీ కాశిరెడ్డి కూడా అంతక్రితం ఓ మూడు నాలుగు నెలల క్రితం నుండే నిజామాబాద్ బాబా సెంటర్‌కు వెళుతూ, అవతారుని పరిధిలోనికి వచ్చారని, ఆయన మిత్రులు చెప్తారు. గవర్నమెంటు కాలేజీలో కెమిస్ట్రీ డిపార్ట్‌మెంట్ హెడ్‌గా పనిచేస్తూ ఆయన ఇటీవల 2010 ప్రాంతంలో రిటైరయ్యారు. నేటికీ ప్రతి వారం కోఠి సెంటర్‌లో సత్సంగ్‌కు, బాబా కార్యక్రమాలన్నింటికీ ఆయన హాజరవుతున్నారు.

1982 అక్టోబరు 4న కావూరి గారిచ్చిన స్థలం రిజిస్ట్రేషన్ చేయించారు. ఇదంతా చూస్తుంటే ...బాబా ఇచ్ఛ ఇలా వుందనిపించడం లేదూ....

అంతక్రితం, 1982 మార్చి 21న కాకినాడలో జరిగిన ఆంధ్రా సెంటర్ సర్వసభ్య సమావేశంలో శ్రీ కావూరికి కృతజ్ఞతలు తెలియజేశారు. శ్రీ కావూరి వారిచ్చిన స్థలంలో సెంటర్ నిర్మాణం చేపట్టడానికై విజయవాడ బాబా ప్రేమికులు శ్రీ చింతా సర్వారావు రూ. 5,116 విరాళం ప్రకటించారు.

అనంతరం, సెంటర్ నిర్మాణానికై బిల్డింగ్ కమిటీ నొకదాన్ని ఏర్పాటు చేశారు.





1982 మార్చి 31న మెహెరాబాద్ నుండి వచ్చిన బాబా మండలి సభ్యులు అలోబాజీ ఆ రోజు ఉదయం 9.30కి శంఖుస్థాపన చేశారు. ఆ కార్యక్రమంలో పాల్గొన్న శ్రీ కావూరి సెంటర్ నిర్మాణానికై రూ. 5000 విరాళం ప్రకటించారు. శ్రీమతి నోరి సీతాదేవి రూ. 10,000 విరాళం ప్రకటించారు.

అ దరిమిలా 1982 మే 7 వ తేదీ నుండి శ్రీ రెంటాల తదితర బాబా ప్రేమికులు తెలుగునాట గల పలు బాబా సెంటర్లు పర్యటింటి సెంటర్ నిర్మాణానికై నిధులు సేకరించారు.

## ఎలిప్స్ ఆకృతిలో-

బాబా సెంటర్ నిర్మాణం ఓ అరుదైన ఆకృతిలో, ఎలిప్స్ ఆకారం ..అంటే దీర్ఘ వృత్తాకారం , అండాకృతిలో ...ప్లాన్ గీయించారు. ఇందుకు ఇంజనీరు శ్రీ బసవయ్య గారు ఎంతగానో తోడ్పడినారని నాటి సంచికలు తెలియజేస్తున్నాయి. ఆనాడు సెంటర్ నిర్మాణానికై రూ. 3 లక్షలు అంచనా వేశారు.

అలాగే శ్రీ అవధానుల సూర్యనారాయణ, వారి సోదరులు, ఇంజనీరు, శ్రీ సుబ్రహ్మణ్యం ఎలాంటి లాభాపేక్ష లేకుండా భవన నిర్మాణ కాంట్రాక్టు చేపట్టారని బాబా సంచికల ద్వారా తెలుస్తుంది. ఆ రోజుల్లో సిమెంటు కొరత ఉండేది. సిమెంటు కోసం ప్రత్యేక పర్మిషన్ అవసరమయ్యేది. జూబ్లీ హిల్సు ఆనాడు ఓ మారుమూల ప్రదేశం. పెద్ద పెద్ద బండ రాళ్ళతో కొండలు గుట్టలతో, సరైన రోడ్లు లేని నిర్జన ప్రదేశం. సుమారు నాలుగు కిలో మీటర్లు దాకా జన సంచారమే లేని ఆ రోజుల్లో సెంటర్ నిర్మాణానికి అవసరమైన ఇసుక, ఇనుము, సిమెంటు తీసుకురావడం కూడా ఎంత కష్టమైనదో ఊహించుకోవచ్చు.

ఎంతో శ్రమ కోర్చారు ఆనాటి బిల్డింగ్ కమిటీ సభ్యులు, మరి ఇతర బాబా ప్రేమికులూను.

ఆనాటి బిల్డింగ్ కమిటీ సభ్యులుగా శ్రీ రెంటాల సూర్యనారాయణ (ఛైర్మన్), శ్రీ మలకపల్లి రామకృష్ణ శర్మ, (కార్యదర్శి), శ్రీ బి. రామకృష్ణయ్య (కోశాధికారి), శ్రీ వి.యస్.రావు (వైస్ ఛైర్మన్), శ్రీ మల్లేశ్, శ్రీ దత్తాత్రేయ, అచ్యుతరాజు, రావుల వెంకన్న (కాకినాడ), కె.వి. కుటుంబరావు, యస్.యస్. ప్రసాద్, యస్.డి. లలిత్, ఇ.ఎల్. భగీరధరావు, శ్రీమతి ఎన్. సీతాదేవి, యంబిజి శాస్త్రి, పి. కాశిరెడ్డి (నిజామాబాద్) వున్నారు.... వీరూ..ఇంకా మరెందరో బాబా ప్రేమికుల సహాయ సహకారాలతో నేడు మనం చూస్తున్న జూబ్లీ బాబా సెంటర్ నిర్మాణం పూర్తయి, నేడు రజతోత్సవ సంబరాలకు సిద్ధమైంది. కాగా, ఇటీవల శ్రీ టి. వెంకట స్వామి నాయుడు గారి ఆధ్వర్యంలో పచ్చని, రంగు రంగుల పూల మొక్కలతో జూబ్లీ సెంటర్ ఎలా బాబా ప్రేమికులందరికీ అందుబాటులో వుందో నేటి తరానికి ప్రత్యేకంగా పేర్కొనాల్సిన అవసరం ఏముంది?

మరిన్ని వివరాలు కావల్సినవారు నవంబరు 13న సెంటర్‌ను సందర్శించి, స్థానిక ప్రేమికుల ద్వారా మరిన్ని వివరాలు తెలుసుకునే ప్రయత్నం చేయగలరు.

*(గత సంచిక తరువాయి)*

# బాటసారులు

మామూలుగా అతడు శాంత స్వభావం కలవాడైనా అనుకోకుండా గబుక్కున కోపం వచ్చేది. ముఖ్యంగా ఆ ఆశ్రమంలో పనిచేసే కుర్రాళ్ళు ఇది చేయండి అది చేయండి అని అతనికి పనిచెప్పడం ఇష్టముండేదికాదు. ఒకటి రెండుమార్లు వాళ్ళమీద రాళ్ళు కూడా రువ్వేసరికి అప్పటినుంచి వాళ్ళు భయపడుతుండేవాళ్ళు. పెద్దవాళ్ళతోనూ, మండలితోనూ పిల్లవాడిలా ఉన్నందువల్ల వాళ్ళకి కష్టంగా ఉండేది. అయితే అంత భయంకరమైన చేష్టలు మాత్రం ఎప్పుడూ చేసేవాడుకాదు.

ధోండిబువా ఐయిదో భూమికలోవున్న మస్తు అనీ, మజ్జూబ్‌వంటి స్థితిలో ప్రవేశించబోతున్నాడనీ బాబా చెప్పేరు. మహాబలేశ్వరంలో అతనికి ఏమీ అంత సుఖంగా ఉండేదికాదు. అందుకనే 'పైకి' వెళ్ళిపోతానంటూ వుండేవాడు. అక్కడ మూడు వారాలున్నతరువాత అతనిని వాళ్ళ వూరికి పంపించేశారు. అతని జీవితం చాలామట్టుకు అతను 'పై' లోనేగడిపాడు. ఇంతకుముందు అక్కడ ఏదో ప్రభుత్వం వారి కచేరీలో బంట్రోతుగా పనిచేసేవాడు.

ధోండిబువాకి, ఎప్పుడైనా కోపం వచ్చినా, సాధారణంగా పిరికితనంగాను క్షమాపూర్వకంగానూ ఉండేవాడు. అయితే, కబీరు అతనికి సరిగ్గా విరుద్ధంగా ఉండేవాడు. కబీరు ఎలాంటివాడంటే, అతన్ని ఎప్పుడూ మరువలేమన్నమాట. గట్టిగా ఎంతో గద్గదస్వరంతో నవ్వేవాడు. రోజుకు 20, 30 సార్లయినా అపశబ్దాలతోనూ, అట్టహాసంతోనూ కూడుకున్న అతని నవ్వు ఆ చుట్టుప్రక్కల అడవి అంతా ప్రతిధ్వనించేది. ఒక అరమైలు దూరందాకా చెట్లమీద పక్షులన్నీ ఆ అడవిలోని మృగాలన్నీకూడా అతని నవ్వు చెదర గొట్టేసి ఉండాలి.

మొదట అతను పండరీపురంలో ఉంటూండేవాడు. 1940 ఆగస్టులో మాసా అతన్ని ఒకరోజుకోసం బాబా వద్దకు మెహెరాబాదుకు తీసుకుని వచ్చేడు. మళ్ళీ 1947లో పండరీ పురానికి సమీపంలోనే వున్న కుర్దువాడీ నుండి మహాబలేశ్వర్‌కి అతనిని తీసుకుని వచ్చేరు. మొట్టమొదట ఈ ఆశ్రమంలో అతను అడుగు పెట్టినపుడు అతనిని చూసిన వాళ్ళకి ఏదో అనుమానం సందేహం కలిగేది. అతను నల్లగానూ, చాలామట్టుకు నగ్నంగానూ ఉండేవాడు. ఒత్తుగా నల్లగా చిక్కుపడిపోయి ఉండేది అతని జుట్టు. దీనికి తోడు తల వెనక్కి పెట్టుకుని దాకంత నోరు తెరచి అసహ్యమైన పచ్చని పళ్ళు కనపడేలా హడలగొట్టేటట్లు నవ్వేవాడు. పండరీపురంలో స్మశానభూమిలో నివాసం ఉండేవాడు. అక్కడ కాలగా మిగిలిన శవాలని పీక్కు తినేవాడని అంటారు. అందువల్ల ఎవరైనా అతనికేసి చూసినపుడు జీవితంపై తనవలెకాక అతనికి విరుద్ధభావాలుంటాయని





అనుకోకుండా ఉండలేరు.

క్షవరం చేయించుకుని, స్నానంచేసి, కఫ్నీ తొడుక్కుంటే చూడడానికి కాస్త మామూలు ఆచారానికి అనుగుణంగా కనిపించేవాడు. కాని అతని నవ్వుమాత్రం మార్పులేకుండా అలాగే ఉండేది. ఆరోజుకారోజు అతను నవ్వుతుంటే గమనించేవాళ్ళకి బాబా చెప్పినట్లు ఏదో అంతరంగ సుఖం పొంగి పొర్లుతుందని అర్ధం అవుతుంది. పైకిచూడ్డానికి ఎంత జుగుప్సాకరంగా తోచినా, అతని నవ్వు ఎంత అసహ్యంగా ఉన్నా లోపలినుంచి ప్రకాశించే ఒక విధమైన వెలుగుకు అతని భౌతిక శరీరం ఎంత హీనమైన ఉపాధో అని అనిపిస్తుంది. భోజనం ముందర కంచంమీదకు వంగి నేలమీద, గాలిలోనూ చేత్తోకొంతసేపు ఏవో గుర్తులువేసి ఒక్కమాటు చేత్తో పట్టెడన్నం తీసి నోట్లోకుక్కుకొనేవాడు. ఒకటి రెండుమార్లు దవడలాడించి ఆ ముద్దమింగేసి పెద్ద గర్జనలా నవ్వేవాడు. కబీరు అందరికీ ఆశ్చర్యాన్ని గొలిపేవాడు. అంత ఉజ్జ్వలమైన అంతరంగ ప్రకాశము అంత పశుతుల్యమైన బాహ్య ప్రకృతి ఎక్కడావుండదు. ఆశ్రమంలో దాదాపు పదిరోజులున్నాడు. తరువాత అతనిని కుర్దువాడికి పంపించేశారు.

ముచ్చట కలిగించే మూడో మస్తు జుమ్మా అనే అతడు. ఇతడు జమాలీ వైఖరులు కలిగిన మాదర్‌జాద్ రకంవాడు. పుట్టినప్పటినుంచి మస్తుగానే ఉన్నడు. అందుచేత మామూలు మనిషికి ఇతడు పిచ్చివాడయినదీ మస్తు అయినదీ భేదం తెలియదు. ఇతడింకా యువకుడే. బహుశా పాతికేళ్ళుంటాయి. ఎప్పుడో మశూచికం పడ్డ మచ్చలు కనిపించే పాలిపోయిన ముఖం, ఆశ్చర్యంగా చూసే మంచి అందమైన కళ్ళు, బక్కపలుచని శరీరం కలిగి ఉంటాడు. కాని ఇతనికి శరీరంమీద ధ్యాస ఉన్నట్లే కనబడదు.

ఆశ్రమంలో ఎక్కడో ఏమూలో రోజంతా కూర్చుంటేచాలు అతనికి. చెయ్యి పట్టుకు తీసుకవస్తే పిల్లలా వెంటవస్తాడు. తన ముంజేతులను, చేతులను, వ్రేళ్ళను విపరీతంగా వంకర టింకరగా అస్తమానమూ అర్ధంలేకుండా తిప్పుతుండే లక్షణం మాత్రం ఉంది అతనికి. అతని ముంజేతులు, చేతులు, వ్రేళ్ళు సన్నగా పొడుగ్గాఉండి ఎలా త్రిప్పితే అలా తిరిగేలా మెత్తగా వంగేలా ఉంటాయి. అందుకనే అతడలా త్రిప్పుతుంటే పాము మెలికలు తిరుగుతున్నట్లుంటుంది. ఎప్పుడైనా మృదువుగా ఒకటి రెండు మాటలనడం తప్ప అతడెల్లవేళలా కూడా ఆ భగవంతుని చింతనలో పరవశమైపోయి ఉంటారు.

ఒక రోజున యీరుచ్ ఒక అనుభవజ్ఞుడైన భోర్‌వాలా బాబా అనే ఒకానొక యాత్రికుణ్ణి మహాబలేశ్వరానికి ఈశాన్యంగా పాతిక మైళ్ళ దూరంలో ఉన్న భోర్ అనే గ్రామం నుంచి బాబాని చూడడానికి తీసుకువచ్చాడు. సన్నగావుండే వృద్ధ ముసల్మాను అతడు. దయగలిగిన తెలివైన ముఖం. అసలు మహాబలేశ్వరానికి బయలుదేరేముందు మెహెరు బాబా పేరు చెప్పకుండా ఉండాలని భోర్‌వాలా బాబాకి అతన్ని తన పెద్దన్నయ్య దగ్గరకి తీసుకెళు తున్నానని చెప్పాడు. కాని వెంటనే భోర్‌వాలా బాబా అన్నాడు.

# ప్రభుస్తుతి

## ప్రభుస్తుతి

ఓ పర్వర్దిగార్,
సర్వపోషకా! సర్వ రక్షకా!
నీవు ఆదియును
అంతమును లేని వాడవు,
అద్వయుడవు,
నిరుపమానుడవు,
నీ ప్రమాణమెవ్వరును
ఎరుంగనేరరు
నీవు వర్ణము,
నామము,
రూపము,
గుణములు లేని వాడవు.
నీవు అపరిమితుడవు
గంభీరుడవు,
ఊహాతీతుడవు,
భావనాతీతుడవు,
శాశ్వతుడవు
నాశము లేని వాడవు.
నీవు అవిభాజ్యుడవు,
దివ్యచక్షువులతో గాని
నిన్నెవరును చూడజాలరు
నీవు ఎల్లప్పుడు నుంటివి,
నీవు ఎల్లప్పుడు నున్నావు
నీవు ఎల్లప్పుడు నుందువు
నీవు అంతటను గలవు,
నీవు అన్నింట నున్నావు.

మరి నీవు అంతటికి
అన్నింటికి
ఆవలనుందువు.
నీవు ఆకాశమును గలవు
పాతాళమున గలవు
నీవు వ్యక్తుడవు
అవ్యక్తుడవు,
అన్ని భూమికలందున్నావు,
అన్ని భూమికల కతీతుడవు.
నీవు మూడు
లోకాలలోనున్నావు
ముల్లోకాల కావలగూడ నున్నావు.
నీవు అగోచరుడవు,
స్వతంత్రుడవు.
నీవు సృష్టికర్తవు,
ప్రభువులకు ప్రభుడవు,
అందరి మనస్సులను
హృదయములను
ఎరిగిన వాడవు,
నీవు సర్వశక్తిమంతుడవు,
సర్వవ్యాపివి,
నీవే అనంతజ్ఞానము,
అనంత శక్తియు,
అనంత ఆనందమును.
నీవు జ్ఞానసాగరుడవు,
సర్వజ్ఞుడవు,

అనంత జ్ఞానివి,
త్రికాల వేదివి,
జ్ఞానమే నీవు,
నీవు సర్వదయాళుడవు,
నిత్య శుభంకరుడవు,
నీవు ఆత్మలకెల్ల నాత్మవు
అనంతగుణ విశిష్టుడవు,
నీవు సత్య, జ్ఞాన
ఆనందముల
త్రిమూర్తివి,
నీవే సత్యమునకు
మూలము,
ప్రేమ మహాసాగరుడవు,
నీవు పురాణ పురుషుడవు,
సర్వోత్తముడవు,
నీవు ప్రభుడవు,
పరమేశ్వరుడవు,
నీవు పరుడవు,
పరాత్పరుడవు,
నీవు పరబ్రహ్మవు,
అల్లాహ్,
ఇలాహీ,
యజ్‌దాన్,
అహురమజ్ దా,
ప్రియతముడైన
భగవంతుడవు,
నీవు 'ఈజద్' అనబడు
ఏకైక పూజ్యుడవు.





# పశ్చాత్తాప ప్రార్థన

**ఓం పరబ్రహ్మ - పరమాత్మా**
**యా - యాజ్‌దాన్**
**లా ఇలాహ్ ఇల్లిల్లాహ్**
**ఓ గాడ్ ఫాదర్ ఇన్ హెవెన్**
**ప**రమ దయానిధివగు ఓ ఈశ్వరా!
మా పాపములన్నిటికిని
మేము పశ్చాత్తాప పడుచున్నాము
అసత్యము, అధర్మము,
అపవిత్రమును అగు
మా ప్రతి తలంపునకును,
పశ్చాత్తాప పడుచున్నాము.
పలికి యుండరాని పలికిన
ప్రతి మాటకును,
చేసి యుండరాని చేసిన
ప్రతి చేతకును,
మేము పశ్చాత్తాప పడుచున్నాము.
స్వార్థముచే ప్రేరేపింపబడిన
ప్రతి పనికిని, ప్రతి మాటకును
ప్రతి తలంపునకు,
ద్వేషముచే ప్రేరేపింపబడిన
ప్రతి పనికిని,
ప్రతి మాటకును
ప్రతి తలంపునకును,
మేము పశ్చాత్తాప పడుచున్నాము.
ఇంకనూ ముఖ్యంగా,
కామముతో కూడిన
మా ప్రతి తలంపునకును
కామ ప్రేరితమగు
మా ప్రతి చేతకును
పలికిన ప్రతి అనృతమునకును,
సమస్త కపటవర్తనమునకును,
ఆడి తప్పిన
ప్రతి వాగ్దానమునకును,
సమస్త పరనిందలకు,
పరోక్ష నిందలకు,
మేము పశ్చాత్తాప పడుచున్నాము.
ఇంకనూ, ముఖ్యముగా కూడా,
పరులకు నాశన మొనగూర్చునట్టి
మేము చేసిన ప్రతి పనికిని,
ఇతరులకు బాధ కలుగజేసినట్లు
మేమాడిన ప్రతి మాటకును,
చేసిన ప్రతి చేతకును,
ఇతరులకు బాధ కలుగవలెనని
మేము కోరిన ప్రతి కోర్కెకును,
మిక్కిలి పశ్చాత్తాపపడుచున్నాము.
నీ యొక్క అపార దయతో ఓ ఈశ్వరా!
మేము చేసిన
ఈ పాపములన్నిటిని
క్షమింప వేడుకొనుచున్నాము.
తలపులలో కాని, మాటలలో కాని
చేతలలో కాని
నీ ఇచ్ఛానుసారము నడుచుకొన జాలక
నిరంతరము విఫలులమగుచున్న
మమ్ములనందరిని క్షమింప
వేడుకొనుచున్నాము.

# మండలి ప్రార్థన

ప్రియ దైవమా!

నిన్ను అధికాధికముగా ప్రేమించునట్లును, ఇంకను అధికముగా నీతో ఐక్యమగునంతటి అర్హతగల వారమగునంతవరకును నిన్నింకను అధికముగ ప్రేమించునటుల మాకందరకు సహాయము చేయుము.

మరియు చిట్టచివరి వరకు బాబా కొంగును దృఢముగా పట్టుకొని ఉండుటకై మాకందరకు సహాయము చేయుము.